





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 05, మార్చి 2026


## పంచాయతీల ట్రాక్టర్లు రోడ్డెక్కేనా?



2 లో..

సూర్య
ప్రతినిధి ఖమ్మం :
పల్లెల్లో చెత్త సేకరించి డంపింగ్ యార్డులకు తరలించేందుకు, హరిత హారం లో నాటిన మొక్కలతో పాటు నర్సరీల్లో మొక్కలకు నీరు పట్టి రక్షించేందుకు కేటాయించిన ట్రాక్టర్లు జిల్లాలోని చాలా పంచాయతీల్లో వినియోగించకుండా మూలకు పడేశారు.

# ఆక్రమణకు గురవుతున్న జాతీయ రహదారులు

- ఇదేమిటిని ప్రశ్నిస్తే నీకు దిక్కున్న కాడ చెప్పుకో పో....
- వ్యాపారులు ఒకరికొకరు పోటీలు పడుతూ ఆక్రమణ
- ఫుట్ పాతుల ఆక్రమణతో ఇబ్బందులకు గురవుతున్న పాదచారులు





2 లో..

కొత్తగూడెం టౌన్ సూర్య (మేజర్ న్యూస్)-జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో జాతీయ రహదారిగా ఉన్న ఎంజీ రోడ్డు యథేచ్ఛగా ఆక్రమాలకు గురవుతున్న అధికారులు నోరు మెదపడం లేదు. ఒకవైపు జిల్లా కేంద్రంగానే రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న కొత్తగూడెం పట్టణాన్ని మరోవైపు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ గా ప్రకటించింది. అంతేగాక ఎన్నికలు కూడా నిర్వహింపజేసింది. రైల్వే స్టేషన్ నుండీ ప్రధాన రహదారిగా ఉన్న జాతీయ రహదారి కురువైపులా గల వ్యాపారులు యదేచ్ఛగా పుట్ పాతులను ఆక్రమించుకొని పాదచారులకు అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారు.

# శ్రీరామనవమికి సర్వం సిద్ధం

- ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు...
- అంగరంగ వైభవంగా డోలోత్సవం.. వసంతోత్సవం వేడుకలు....
- పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణ...





2 లో..

భద్రాచలం ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)–
దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందినభద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బుధవారం రామయ్య పెళ్లి పనులు ఘనశీగా ప్రారంభమయ్యాయి.. రామయ్యకు హోలీ పౌర్ణమి పురస్కరించుకొని కనుల పండుగగా సంప్రదాయ పద్ధతిగా డోలోత్సవం, వసంతోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు..శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రారంభం అయినా రాముని పెళ్లి పనుల కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డా,తెల్లం వెంకట్రావు, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరి గారికి ఘన సన్మానం



2 లో..

ఖమ్మం సూర్య బ్యూరో డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన టీజీవో రాష్ట్ర అధ్యక్షులు మరియు టి ఈ జేఏసీ రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఉద్యోగుల పెన్నిధి ఉద్యమాల సారధి ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ గౌరవ శ్రీ ఏలూరి శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా టిఎన్జీవోఎస్ ఖమ్మం జిల్లా ప్రచార కార్యదర్శి ఎర్రమళ్ళ శ్రీనివాసరావు మాజీ కల్లూరు యూనిట్ అధ్యక్షులు సవర్జెన్ పాల్ లు కలిసి సన్మానించడం జరిగింది

# పంచాయతీల ట్రాక్టర్లు రోడ్డెక్కేనా?



పంచాయతీల పాలకవర్గాలు లేక రెండేళ్లు కావడంతో ప్రత్యేకాధికారుల పాలనలో చిన్న గ్రామాల్లో నిధుల కొరతతో ట్రాక్టర్ల నిర్వహణ భారంగా మారింది. కొన్నిచోట్లయితే వారానికోసారి కూడా చెత్త సేకరణకు ట్రాక్టర్లు తిప్పడం లేదు.ఆదాయ వనరులున్నచోట మాత్రమే ట్రాక్టర్లతో చెత్త తీసుకెళ్తున్నారు.ట్రాక్టర్ల కేటాయింపు గత ప్రభుత్వం రుణాలు ఇప్పించి జిల్లాలోని అన్ని పంచాయతీలకు ట్రాక్టర్లను కేటాయించగా కొన్ని చోట్ల మరమ్మతులకు గురయ్యాయి. కొన్ని పంచాయతీల్లో నిధుల కొరతతో డీజిల్ పోయక వదిలేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం కూడా మంజూరు చేయకపోవడంతో సమస్య ఏర్పడింది. పాలకవర్గాలు లేకపోవడంతో, ప్రత్యేక అధికారుల పాలనలో నిధుల లేమితో పారిశుద్ధ్యం నిర్వహించే ట్రాక్టర్లు మూలనపడ్డాయి. దీంతో చెత్త తరలింపు, మురుగుకాలువల నిర్వహణ ప్రత్యేకాధికారులకు తలనొప్పిగా మారి చాలాచోట్ల ట్రాక్టర్లను తిప్పడం మానేశారు. అతికొద్ది పంచాయతీల్లో చెడిపోయిన ట్రాక్టర్లకు మరమ్మతులు చేయించారు. గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గాలకు ట్రాక్టర్ల నిర్వహణ ఓ సవాల్ గా మారనుంది.నిరుపయోగంగా ఉన్న ట్రాక్టర్లకు మరమ్మతులు చేయించి ఎప్పటిలాగే పారిశుద్ధ్యం పక్కాగా అమలు చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది. నూతన సర్పంచులు, పాలకవర్గాలు ఏమేరకు సవాల్ స్వీకరిస్తారో చూడాలి.

ఇటీవల ఖమ్మం జిల్లాలో కొత్తగా ఎన్నికైన సర్పంచులు వాటిని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తుండగా చాన్నాళ్లుగా పడావు పడి ఉండడంతో ఇంజన్లు స్టార్ట్ కావడం లేదు. పాలకవర్గాలు ఏర్పాటుతో ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న కేంద్ర 15వ ఆర్థిక సంఘం నిధులు 18.64 కోట్లు విడుదలయ్యాయి. ఈ నిధులతో మరమ్మత్తులు చేయించాలని, బ్యాంకుల రుణాలతో కొన్న ట్రాక్టర్ల అప్పు వాయిదాలు చెల్లించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ సర్పంచులు. పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇప్పటికే కారేపల్లి మండలంలో రిపేర్లు చేయించి ఉపయోగిస్తున్నారు. జిల్లాలో 571 పంచాయతీల్లో 598 ట్రాక్టర్లు ఉన్నాయి వీటిలో పూర్తిగా ఆగిపోయినవి 341 కాగా ఉపయోగిస్తున్నవి 69 ఖాళీగా ఉన్నవి 65, గ్లోబల్ పొజిషన్ సిగ్నల్ పనిచేయునవి 128, అసలు పనిచేయనవి 238 ఉన్నాయి. ట్రాక్టర్లు రోడ్డెక్కితేనే రోజువారి చెత్త సేకరణతో పాటు పారిశుద్ధ్య పనులు గాడిన పడతాయి. "ఏనిగండ్ల శ్రీనివాస్ రావు" సీనియర్ జర్నలిస్ట్

# ఆక్రమణకు గురవుతున్న జాతీయ రహదారులు




ఇదేమిటని ఎవరైనా ప్రశ్నిస్తే పోలీసులు ఏమి మాట్లాడటం లేదు, మీకెందుకయ్యా మీరు వెళ్లిపోండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమే కాక నీకు దిక్కున కాడ చెప్పుకో... అంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లా పోలీసు యంత్రాంగం ఈ విషయాలు చూసిన చూడనట్టుగా కళ్ళు ఉన్న కబోదులు మాదిరిగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేగాకుండా ఫుట్ పాతులపై రోడ్డుకి రువైపులా ఉన్న వ్యాపారులు వాడి షాపుల్లోని సామాన్లను యదేచిగా ఏర్పాటు చేసుకుంటున్నారు. దీనివల్ల పాదచారులు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే జాతీయ రహదారి ఎప్పుడు ఏ ప్రమాదానికి గురి చేస్తుందో అర్థం కాక పాదుచ్చేరి అయోమయానికి గురవుతున్నారు. ఫుట్పాతులకు పక్కనే ఉన్న షాపులు యజమానులు ఒకరికొకరు పోటీలు పడుతూ షాపుల్లోని సామాన్లను ఫుట్పాతులపై ఏర్పాటు చేస్తున్నారు. అది సరిపోదు అన్నట్లుగా పోలీసు అధికారులు ఫుట్పాత్లకు ఆనుకొని మరో ఐదు అడుగులు వదిలి ప్లాస్టిక్ పిల్లర్లు ఏర్పాటు చేసి వ్యాపారస్తులకు పూర్తిస్థాయిలో స్వేచ్ఛను కల్పించడం జరిగింది. ఫుట్ పాతులను ఖాళీ చేయించాల్సిన పోలీసులు మీ... చావు మీరు... చావండి అంటూ వ్యవహరిస్తున్న తీరు పలు విమర్శలకు తావు ఇస్తుంది. ఫుట్ పాతుల ఆక్రమణలపై ప్రతిరోజు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతున్నప్పటికీ ఒకవైపు రాజకీయ నాయకులు, మరోవైపు జాతీయ రహదారుల శాఖ అధికారులు, ఇంకొక వైపు శాంతిభద్రతలను రక్షించాల్సిన పోలీసు యంత్రాంగం తమకేమీ పట్టదు అన్నట్లుగా వివరించడం చూస్తుంటే ఈ విషయం ఎవరికీ చెప్పుకోవాలో తెలవక సామాన్య ప్రజలు సైతం తలలు పట్టుకునే పరిస్థితి నెలకొంది. పోలీసు యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారులు ఫుట్ పాతులను ఆక్రమించుకుంటూ ఒకరికొకరు ఘర్షణ పడుతున్న దృశ్యాలు కూడా అనేకసార్లు కనిపించాయి. జాతీయ రహదారుల శాఖ సదరు రోడ్డు నిర్మాణం చేసే సమయంలో 120 అడుగులు వెడల్పులో నాలుగు రహదారులు వచ్చే విధంగా నిర్మాణం చేయడం జరిగింది. అది కాస్త ప్రస్తుతం వ్యాపారులు ఆక్రమించుకోవడం కారణంగా జాతీయ రహదారి రోజురోజుకు తగ్గిపోతుంది. ఇరుకు రహదారిగా తయారైంది. ఈ జాతీయ రహదారి విషయంపై పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సాధించాలని పాదుచారులు కోరుతున్నారు. కాగా జాతీయ రహదారి ఆక్రమణకు గురి కావడం వల్లనే కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి సింగరేణి హెడ్ ఆఫీస్ సెంటర్ వరకు వెళ్లే జాతీయ రహదారి లో బుధవారం సెంట్ మేరీస్ హై స్కూల్ ఎదుట ఒక లారీ డివైడర్ను ఎక్కి ప్రమాదాన్ని గురైంది. ఇలాంటి ఉదాహరణలు ఇంకెన్నో ఉన్నాయి.ఈ జాతీయ రహదారిపై పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తుందో? లేదో? వేచి చూడాల్సిందే.

## శ్రీరామనవమి కి సర్వం సిద్ధం



శ్రీ రామ నవమి,మహా పట్టాభిషేకం బ్రహ్మోత్సవాలకు రానున్న భక్తులకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.. భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగవద్దని అన్ని ఏర్పాట్లు ఒకటి ఇబ్బందిగా ఉండాలని అధికారులకు సూచించారు.

**–అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి**

ఈనెల లో భద్రాచలం దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించబోయే శ్రీరామనవమి, పట్టాభిషేకం బ్రహ్మోత్సవాలకు ఆరంభ ఘట్టంగాభావించబడుతున్నాయి. ఈరోజునే నుండే రామయ్యను పెళ్లి కుమారునిగా అలంకరించినట్లు భక్తులు భావిస్తారు.ప్రత్యేకంగా స్వామివారిని అలంకరించి ఉయ్యాల్లో ఆశీను ల ను చేసి డోల ఉత్సవశీ, వసంతోత్సవం నిర్వహించారు.ముందుగా ఆలయంలోని శ్రీసీతారామ,లక్ష్మణ, సమేత ఉత్సవ ధ్రువ మూర్తులకు ప్రత్యేక అలంకరణలు చేసి,వేదమంత్రోచ్చారణల నడుమ విశేష పూజలు, పసుపు,కుంకుమ, సుగంధ ద్రవ్యాలతో ఆలయలో రామున్ని పెళ్లి కుమారుడుగా అలంకరిస్తుంటే ఆలయ ప్రాంగణం, పండుగ వాతావరణ సంతరించుకుంది. మహిళాభక్తులు సంప్రదాయ తలంబ్రాల తయారీలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి సమర్పించుకున్నారు. వైష్ణవ ముత్తైదువులు రోలు, రోకలిలో పసుపు కొమ్ములు దంచే కార్యక్రమాన్నినిర్వహించారు. అనంతరం డోలోత్సవం, వసంతోత్సవం వేడుకల నేపథ్యంలో ఉత్సవమూర్తులను అలంకరించిన ఊయలలో ఆసీనులు చేసి, భక్తుల హర్షధ్వానాల మధ్య ఊయల సేవ నిర్వహించారు.భజనలు, మంగళవాయిద్యాల నడుమ జరిగే ఈ సేవ ఆలయ ప్రాంగణశీ అంత భక్తుల భక్తి భావముతో కిక్కిరిల్లిపోయింది. రాష్ట్రం నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో దేవస్థానం విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భక్తులు మెచ్చే లా శ్రీరామనవమి, పట్టాభిషేకం కు సర్వం సిద్ధం చేసామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం ఈవో కి దామోదర్ రావు, సర్పంచ్ పూనెం కృష్ణ, మహిళలు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.. భద్రాచలం గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## పోలీసువిధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–టేకులపల్లి మండలంలో పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన మండలకేంద్రంలో జరిగింది. టేకులపల్లి ఎస్ఐ. రాజేందర్ కథనం ప్రకారం. ఈనెల 3 తేదీ రాత్రి సుమారు10:00 గంటల ప్రాంతంలో 9వ మైలు తండా గ్రామానికి చెందిన ఒక వ్యక్తి, తన తండ్రి ని, నలుగురు వ్యక్తులు కలిసి కొడుతున్నారని, డైల్ -100 కి ఫోన్ చేసి తెలుపగా, బ్లూ కోల్ట్ విధులలో ఉన్న కానిస్టేబుల్, ఆ సమయంలో మండలంలోని సింగ్య తండా లో ఉన్నందున, సదరు కానిస్టేబుల్, టేకులపల్లి ఎస్ఐ కి సమాచారం అందించగా, నైట్ పెట్రోలింగ్ రౌండ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణకు సమాచారం అందించినట్లు తెలిపారు. టేకులపల్లి సిఐ సంఘటన స్థలానికి వెళ్లి, రాత్రిపూట గొడవలు పెట్టుకోకండి అని, వారికి నచ్చ చెప్తుండగా, అక్కడ ఉన్న కొంతమంది వ్యక్తులు సిఐ తో, సిబ్బంది తో వాగ్వాదం చేసినట్లు తెలిపారు.ఈ క్రమంలో కొంతసేపటికి టేకులపల్లి ఎస్ఐ, ఇతర పోలీసు సిబ్బంది వెళ్లి వారిని పంపించడం జరిగిందన్నారు. పోలీసు వారి విధులకు ఆటంకం కలిగించిన (07) మంది వ్యక్తులపై కేసు నమోదు అయిందని తెలిసి, సదరు (07) మంది వ్యక్తులు, పోలీస్ లు, వాళ్ళని కులం పేరుతో దూషించినారని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఎలాంటి ఆధారాలు లేకుండా నిందలు వేస్తున్నారన్నారు. పోలీస్ వారి మీద తిరగబడ్డ వారి మీద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## డిప్యూటీ సీఈఓ గా పదోన్నతి పొందిన ఏలూరి గారికి ఘన సన్మానం

అనంతరం వారిని ఉద్దేశించి ఏలూరు శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఐక్యంగా ఉండి బాధ్యతగా పనిచేసి మన హక్కులను సాధించుకోవాలని అన్నారు ప్రతి ఉద్యోగి ఉద్యోగ సంఘాలు ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొని సంఘాన్ని బలోపేతం చేయాలని సూచించారు ఉద్యోగులకు రావలసిన పెండింగ్ బిల్స్ ల కు ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చే నిధులు కాకుండా పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు ఉద్యోగ సంఘాలు ఐక్యంగా ఉండి ఈ హెచ్ ఎస్ ద్వారా హాస్పిటల్స్ లలో క్యాష్ లెస్ ట్రీట్మెంట్ ప్రతి ఉద్యోగి మరియు పెన్షనర్స్ పొందే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు ఉద్యోగులకు రావలసిన ప్రమోషన్స్ విషయంలో ప్రభుత్వంతో మాట్లాడి వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని అన్నారు ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచే సి ప్రజలకు సేవ చేయాలని ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందే విధంగా పనిచేయాలని సూచించారు

# క్రీడా పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశాల బ్రోచర్లు అ విస్కరించిన ఐ,టీ,డీ,ఏ. పీ,ఓ



భద్రాచలం ఆర్ సి సూర్య (మే జర్ న్యూస్)–దారిద్ర రేఖకు దిగువనున్న గిరిజన బాలబాలికలకు 2026 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో నాలుగో తరగతి చదువుతున్న బాల, బాలికలు 9 నుండి 11 సంవత్సరాల మధ్య జన్మించిన వారికి మోడల్ క్రీడా పాఠశాలల్లో వివిధ ఫిజికల్ పరీక్షలు నిర్వహించి సెలెక్ట్ అయిన వారికి ఐదవ తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.బుధవారం నాడు తన ఛాంబర్ లో క్రీడా పాఠశాలలలో 5వ తరగతి ప్రవేశాల బ్రోచర్ ఆవిష్కరణ డిప్యూటీ డైరెక్టర్ అశోక్ మరియు పిడి,పిఈటీలతో కలిసి ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ఐటీడీఏ భద్రాచలం పరిధిలో కిన్నెరసాని క్రీడా పాఠశాల (బాలురు) -- 40 సీట్లు, కచనపల్లి క్రీడా పాఠశాల (బాలికలు) -- 40 సీట్లు కేటాయించడం జరిగిందని, ఈ పాఠశాలల్లో చదివే గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత స్పోర్ట్స్ కిట్లుట్రాక్ సూట్లు, షూస్ ప్రత్యేక పోషకాహారం ప్రతిరోజు గుడ్డు మరియు పండు రాత్రి భోజనంలో చికెన్ కర్రీ, చపాతిక్యారెట్, కీర, దోస, బీట్‌రూట్ వారానికి రెండుసార్లు మటన్ అలాగే ప్రతిరోజుఉదయం 5:30 నుండి 8:00 వరకు గ్రౌండ్ యాక్టివిటీ, ఉదయం 9:45 నుండి సాయంత్రం 3:30 వరకు తరగతులు,సాయంత్రం 4:00 స్నాక్స్, సాయంత్రం 4:00 నుండి 6:00 వరకు గ్రౌండ్ యాక్టివిటీ, రాత్రి 7:30 నుండి 9:30 వరకు సూపర్వైజర్ స్టడీ ఉంటుందని,విద్యార్థులకు క్రీడలతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టిప్రభుత్వ ఉద్యోగాల్లో 2%క్రీడా కోటా ఉంటుందని అన్నారు.కిన్నెరసాని ఒకాచనపల్లి క్రీడా పాఠశాలల నుండి ఆర్చరీ, అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్ క్రీడలలో 50 మందికి పైగా జాతీయ స్థాయికి ఎంపిక అయ్యారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి బొల్లి గోపాలరావు, ఏఎస్ఓ ఎస్. నాగేశ్వరరావు,కొమరం వెంకటనారాయణ,బండ రాంబాబు,పీడీలు ఎస్. బాలసుబ్రమణ్యం, పి. రాంబాబు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏకాగ్రతతో చదివితే విజయమే

**- ప్రతి విజయం వెనుక కృషి పట్టుదల ఉంటుంది..**
**-భద్రాచలం ప్రాజెక్టు అధికారి బి,రాహుల్...**



భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ ):- నిరుపేద కుటుంబంలో జన్మించిన ఆదివాసి యువకుడు పట్టుదలతో, ఏకాగ్రతతో కటోర దీక్షతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివి యూనివర్సిటీ ఆఫ్ న్యూఢిల్లీలో ఎల్ఎల్ బిలో సీటు సంపాదించి లా కోర్స్ చేస్తున్న పూణెం హరీష్ తోటి విద్యార్థులకు స్ఫూర్తి నింపడానికి మార్గదర్శకుడిగా నిలవడం చాలా సంతోషమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు.బుధవారం నాడు తన చాంబర్లో టేకులపల్లి మండలం సంపత్ నగర్ గ్రామానికి చెందిన పూణేం హరీష్ న్యూఢిల్లీ యూనివర్సిటీలో లా కోర్సు సీటు సంపాదించాడని ఆయన అన్నారు. ఈ విద్యార్థి పదవ తరగతి వరకు గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల గంగారం, ఇంటర్మీడియట్ ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఖమ్మం, డిగ్రీ గౌట్ డిగ్రీ కాలేజ్ ఖైరతాబాద్ లో చదువుకొని యూనివర్సిటీ ఆఫ్ న్యూఢిల్లీలో ఎల్ఎల్బి కోర్స్ చదువుతున్నాడని, అతను లా కోర్స్ చదవడానికి ఐటీడీఏ ద్వారా ప్రోత్సాహకంగా 30 వేల రూపాయల చెక్కును అతని తండ్రికి అందించడం జరిగిందని అన్నారు. చెక్కు అందించిన అనంతరం అతని తండ్రిని అభినందిస్తూ ఖాళీ సమయంలో క్రింది తరగతి విద్యార్థులకు తప్పనిసరిగా మీ బాబు యొక్క ప్రతిభను తోటి పిల్లలకు తెలియజేసి చదువు పట్ల మక్కువ కలిగేలా స్ఫూర్తి నింపేలా చూడాలని అన్నారు. తల్లిదండ్రుల మీద ఆర్థిక భారం మోపకుండా నెలకు కొంత ఆర్థిక వెసులు బాటు చేసుకోవడానికి ప్రయత్నించేల మీ బాబుకు సూచించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, విద్యార్థి తండ్రి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పగిడిద్దరాజు జాతర

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–దక్షిణ భారతదేశంలో అతి పెద్ద ఆదివాసి జాతరైన మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు జాతర మండల పరిధిలోని యాపలగడ్డ గ్రామంలో బుధవారం ప్రారంభమైంది. 3 రోజుల పాటు నిర్వహించే ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుంటారు. పగిడిద్దరాజు అర్రెమ్ వంశీయుడు కావడంతో మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అర్రెమ్ లచ్చుపటేల్ ఆధ్వర్యంలో ఈసారి జాతర ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం పగిడిద్దరాజును గుట్ట నుండి తీసుకువచ్చి సమ్మక్క పగిడిద్దరాజు ఎదురిల్లు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నేడు నిండు జాతర జరగనుండగా వనం నుండి జనంలోకి ఆదివాసి సాంప్రదాయాలతో పగిడిద్దరాజును తీసుకువచ్చి గద్దెలపై ఘనంగా ప్రతిష్టిస్తారు. శుక్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకుని వనదేవతల ఆశీర్వచనాలు పొందుతారు. ఈ జాతర సందర్భంగా వాలీబాల్ పోటీలను జాతర నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు.



## ఘనంగా ప్రారంభమైన దూలుగొండ తల్లి జాతర



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–ఈసం వంశీయుల ఆరాధ్యదైవమైన దూలుగొండ తల్లి జాతర మండల పరిధిలోని రోల్లగడ్డ గ్రామంలో బుధవారం ప్రారంభమైంది. ప్రతీ సంవత్సరం హోలీ పున్నమి అనంతరం వచ్చే బుధ, గురు, శుక్రవారాలలో ఈసం వంశీయులు గుండాల మండల పరిధిలోని రోల్లగడ్డ గ్రామంలో దూలుగొండ జాతరను నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే బుధవారం ఆదివాసి సాంప్రదాయాల నడుమ జాతర ప్రారంభమైంది. గురువారం సమీపం లోని ఊరగుట్ట నుండి దేవతను ఆదివాసీ సాంప్రదాయాలతో గద్దెలపై ప్రతిష్టిస్తారు. శు క్రవారం భక్తులు మొక్కులు చెల్లించుకున్న అనంతరం సాయంత్రం వన ప్రవేశం ద్వారా జాతర తంతు ముగుస్తుందని నిర్వాహకులు ఈసం పాపారావు, రామ్మూర్తి, వెంకట్రామయ్య, క్రిష్ణ, పగడయ్య, కన్నయ్య, లక్ష్మయ్య, రామయ్య, బిక్షం తెలిపారు.

# లైన్మాన్ అవాస్ దినోత్సవం సందర్భంగా విద్యుత్ ఉద్యోగులకు సన్మానం





అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–అశ్వారావుపేట ఎలక్ట్రిసిటీ సబ్ డివిజన్ పరిధిలో 'లైన్మాన్ అవాస్ దినోత్సవం'ను అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బి. వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అశ్వారావుపేట సెక్షన్‌లో పనిచేస్తున్న లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్‌మెన్, ఏఎల్ఎంలను, సిబ్బందిని సన్మానించారు. లైన్‌లో పని చేస్తూ జరగే అకస్మాత్తులను నివారించేందుకు తగు జాగ్రత్తలు తెలియజేసి, వారితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏడీఈ బి. వెంకటరత్నం, ఏఈ కె. వెంకటేశ్వర్లు, సబ్-ఎంజినీర్ ఎం. శివశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మద్దిరావమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు



అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ 1వ వార్డులోని శ్రీశ్రీశ్రీ మద్దిరావమ్మ అమ్మవారి ఆలయంలో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్,ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, 1వ వార్డు కౌన్సిలర్ దేరంగుల ప్రసాద్, 2వ వార్డు కౌన్సిలర్ దగ్గుమిల్లి మౌనిక నరేంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు భక్తిభావంతో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అమ్మవారి కృపతో అందరూ సుఖశాంతులు పొందాలని ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పాల్గొని అమ్మవారి కటాక్షం అందరికీ లభించాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. స్థానికులు ఈ ఉత్సవంలో భక్తిభరితంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం సమాజంలో ఐక్యత, భక్తిని పెంపొందించిందని వారు అన్నారు.



సూర్య

గురువారం 05, మార్చి 2026

# దుమ్ము,బూడిద బారినుండి కాపాడండి మహాప్రభో...?

-అశ్వారావుపేటలో కాలేజీ, స్కూల్ పక్కన ఇటుకల బట్టి:
-దుమ్ము,బూడిద మరింత పెరిగితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని పిర్యాదు
-పిల్లలు, కుటుంబాలు బూడిద దుమ్ముతో ఇబ్బంది







అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట టౌన్‌లోని ఖమ్మం రోడ్డులో ఒక కాలేజీ పక్కనే ఇటుకల తయారు చేసే బట్టి పెట్టడం వల్ల విద్యార్థులు, పరిసరాల్లో నివసించే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. రోజూ ఇటుకల తయారి ప్రక్రియలో ఉత్పత్తి అయ్యే భారీ బూడిద దుమ్ము గాలిలో కలిసిపోయి ఇళ్లలోకి, చుట్టుపక్కల ప్రదేశాలకు చేరుతూ శ్వాసకోశ సమస్యలు, కళ్లలో రొప్పు, దగ్గు, జలుబు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిస్తున్నాయి.పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలు దుమ్ము ఎక్కువగా ఉంటుంది.బయటకు వస్తే దుమ్ము పడుతుంది. బయట పిల్లలు ఆటలు ఆడటం మానేశారు.పిల్లల్ని బయటకు పంపాలంటే ఆ దుమ్ము,బూడిద ఆరోగ్యానికి మంచిది కాదు"అని స్థానిక ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. స్థానిక కుటుంబాలు కూడా, "ఇళ్లలో బూడిద పడుతూ ఉంటుంది. ఇంటి గదులు రోజూ శుభ్రం చేయాల్సి వస్తోంది. దీనికి త్వరగా పరిష్కారం కావాలి" అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ బట్టి కాలేజీకి కేవలం 100 మీటర్ల దూరంలో ఉండటం వల్ల పర్యావరణ మాలిన్యం తీవ్రమవుతోంది. ఇటుకల తయారీలో ఉపయోగించే బూడిద,సున్నం వల్ల మరింత రసాయన దుమ్ము విడుదలవుతోంది. గత కొన్ని నెలలుగా ఈ సమస్య పెరిగినా అధికారులు చర్య తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.స్థానిక మున్సిపల్ చైర్మన్‌కు,ఇటీవల ఒక కొందరు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేశామని,తెలిపారు. స్థానికులు పర్యావరణ శాఖ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోక్యం చేసుకోవాలని కోరారు.

**-పర్యావరణ చట్టాల విరుద్ధం**

కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ (ఎంఓఏఎఫ్, సిసి) జి ఎస్ఆర్ 143(ఈ), 22.02.2022 నోటిఫికేషన్ ప్రకారం, ఇటుకల బట్టులు జనావాస ప్రాంతాలకు కనీసం 500 మీటర్లు, 100-150 మంది జనావాసాలకు 1 కి.మీ. దూరంలో ఉండాలి. స్కూల్స్, హాస్పిటల్స్, పబ్లిక్ భవనాలకు 1 కి.మీ., సున్నిత ప్రాంతాలకు 5 కి.మీ. దూరం కావాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట లో ఇటుక బట్టులు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయి, చాలా బట్టిలకు అనుమతులు లేవు.తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (టీజీ పిసిబి) సైటింగ్ గైడ్‌లైన్స్ ప్రకారం, ఇటుక బట్టులు జిగ్‌జాగ్ టెక్నాలజీతో మాత్రమే అనుమతి, జనావాసాల మధ్య అక్రమం.బ్రిక్ కిల్న్స్ (రెగ్యులేషన్) యాక్ట్ 2010 సెక్షన్ 3,6 ప్రకారం, లైసెన్స్ లేకుండా జనావాసాల సమీపంలో ఏర్పాటు నిషేధం, ఏజేన్సీ చట్టాలకు అనుగుణంగా పట్టణాలు,గ్రామాల్లో ఏర్పాటు చెయ్యాలి.ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగానే ఏర్పాటు చెయ్యాలి.అక్రమ ఏర్పాట్లకు అధికారులు చర్యలు తీసుకోవాలి.కానీ అటువైపు చూడకపోవడం విడ్డూరం.ఇప్పటికైనా అధికారులు కనువిప్పు కలిగి చుట్టుపక్క వాసులకు దుమ్ము,బూడిద నుండి విముక్తి కలిగించాలని ప్రజలు కోరుతున్నారు. పబ్లిక్ హెల్త్‌కు హాని జరిగితే తక్షణ చర్యలు అవసరం.

**-మున్సిపల్ కమిషనర్ వివరణ**

మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు ను వివరణ కోరగా, తమకు ఫిర్యాదు అందిందని ఇటుక బట్టి నిర్వహిస్తున్న యాజమాన్యానికి వారి వద్ద ఉన్న అనుమతి పత్రాలు తీసుకురమ్మని చెప్పామని వారు రెండు రోజుల సమయం కోరారని వారి అనుమతులు అన్ని సక్రమంగా ఉంటే విషయాన్ని పరిగణంలోకి తీసుకునీ అక్కడి నుండి వేరొక స్థలానికి మారుస్తామని, చట్ట ప్రకారం చట్టం నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# వేణుగోపాలస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా





మణుగూరు రూరల్,సూర్య (మేజర్ న్యూస్)- రామానుజవరం గ్రామంలో పవిత్ర గోదావరి నది ఒడ్డున కాకతీయుల కాలంనాటి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణం బుధవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ దేవాలయశీలో ప్రతీ ఏటా హోలీ పండుగ రోజున రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలుని కళ్యాణశీ జరిపించారు.ఎంతో పురాతన దేవాలయం కావడంతో మణుగూరు,పినపాక మండలాలతో పాటు గోదావరి ఆవలి ఒడ్డున ఉన్న చర్ల మండలం నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.కోరిన కోర్కెలు తీరుస్తాడని.. భక్తులకు ఎంతో నమ్మకం అంతే కాకుండా సంతానం లేని వారు ఈ ఆలయానికి వచ్చి దర్శించుకుంటే వారికి సంతాన భాగ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం.బుధవారం జరిగిన కళ్యాణ మహోత్సవానికి పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు హాజరయ్యారు. ముందుగా ఆలయంలోని దేవుణ్ణి దర్శించుకున్నారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, తాళ్లపల్లి యాదగిరి గౌడ్,అక్కి నరసింహారావు,లేళ్ళ కృష్ణ,ముద్దంగుల కృష్ణ,సృజన్, రంజిత్ తదితరులు ఉన్నా

## టీపీఎస్ ఏడవదశ కార్మికులకు ఇన్చార్జి పదోన్నతులను కల్పించాలి

-కేటీపీఎస్ ఏడవదశ చీఫ్ ఇంజనీర్ కు (హెచ్-142) వినతి



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-142) రాష్ట్ర అధ్యక్షుడు కె.వి.రామారావు ఆధ్వర్యంలో బుధవారం కేటీపీఎస్ ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ జె.సూర్యనారాయణ ను మర్యాదపూర్వకంగా కలిసి కార్మికులకి ఇన్చార్జి పదోన్నతులు కల్పించాలని వినతి పత్రమును సమర్పించారు. కేటీపీఎస్ ఏడవ దశనందు 2024-25 సంవత్సరం నకు డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ )ను నిర్వహించారని కానీ కొన్ని అనివార్య కారణాలవల్ల కార్మికులకు పదోన్నతులు ఇవ్వలేదని రామారావు వివరించారు. జేపీఎ నుండి ఫోర్ మెన్ గ్రేడ్-1 వరకు 25 మంది కార్మికులు మరియు జూనియర్ అసిస్టెంట్ నుండి జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వరకు ఇద్దరు ఉద్యోగులకు సంబంధించిన పదోన్నతులు రావాల్సి ఉన్నదని, ఇటీవల టీజీ జెన్కో యాజమాన్యం ఆదేశాల మేరకు వైటిపిఎస్ దామరచర్ల నందు గత నెల ఏడవ తారీఖున కార్మికులకు ఇన్చార్జి పదోన్నతుల ఉత్తర్వులను అందజేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కేటీపీఎస్ ఏడవ దశలో కూడా కార్మికులకు ఇన్చార్జి పదోన్నతులను ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్ ను కోరగా త్వరలోనే కార్మికులకు ఇన్చార్జి పదోన్నతులు ఇవ్వటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు రామారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ డి సత్యరాజ్ స్టీవెన్ వెంపటి వెంకటేశ్వర్లు షేక్ సయ్యద్ టి రాములు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం..రమణీయం

-వేణుగోపాలుని కళ్యాణం



మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- రామానుజవరం గ్రామంలో పవిత్ర గోదావరి నది ఒడ్డున కాకతీయుల కాలంనాటి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి కళ్యాణం బుధవారం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ దేవాలయశీలో ప్రతీ ఏటా హోలీ పండుగ రోజున రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలుని కళ్యాణశీ జరిపించారు.ఎంతో పురాతన దేవాలయం కావడంతో మణుగూరు,పినపాక మండలాలతో పాటు గోదావరి ఆవలి ఒడ్డున ఉన్న చర్ల మండలం నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.కోరిన కోర్కెలు తీరుస్తాడని.. భక్తులకు ఎంతో నమ్మకం అంతే కాకుండా సంతానం లేని వారు ఈ ఆలయానికి వచ్చి దర్శించుకుంటే వారికి సంతాన భాగ్యం కలుగుతుందని భక్తుల విశ్వాసం.బుధవారం జరిగిన కళ్యాణ మహోత్సవానికి భారీగా భక్తులు హాజరయ్యారు.కళ్యాణం సంధర్భంగా భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందజేశారు.



# నంబూరు మధు సేవలు చిరస్మరణీయం

**-లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించిన లయన్స్ సభ్యులు, -ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు బ్రెడ్స్ మజ్జిగ పంపిణీ**

**వైరా సూర్య ఆర్:--**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నంబూరి మధుసూదన్ రావు జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు బ్రెడ్స్ మజ్జిగ ప్యాకెట్లను అందించారు ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ చలువాది నగేష్ లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు మాట్లాడుతూ సేవా సిద్ధాంతాలను ఆచరణలోనికి తేవాలని ఉద్దేశంతో లయనిజంలో ప్రవేశించిన మధు అంచలంచెలుగా ఎదిగి జోన్ చైర్మన్ రీజియన్ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వర్తించి అనేక ప్రతిష్టాత్మక అవార్డులు అందుకున్నారని వారు అన్నారు 2022.23 వి డి జి 2 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించటం ఆయన నాయకత్వానికి సేవాస్ఫూర్తికి నిదర్శనమని వారు అన్నారు ఇంతటి గొప్ప సేవా చరిత్ర కలిగిన నంబూరు మధు మన మధ్య లేకపోవడం నిజంగా అత్యంత బాధాకరమని కాని వారి సేవలు వారి ఆశయాలు ఎప్పటికీ నిలిచే ఉంటాయని వారన్నారు వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఆయన సేవ స్ఫూర్తి ఎందరికో ఆదర్శనీయమని ఉంద్రు శ్యాంబాబు తెలిపారు వారితో గడిపిన క్షణాలను లయన్స్ క్లబ్ సభ్యులు గుర్తు చేసుకున్నారు అనంతరం ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం చదువుతున్న మాధురికి పదివేల రూపాయలను మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ లగడపాటి ప్రభాకర్ రావు అందించారు ఈ జయంతి వేడుకల్లో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు కోశాధికారి గద్దె నీరజ లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీత నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాదరావు రాయపూడి వెంకటేష్ కొల్లా రాంబాబు నంబూరి శ్రీనివాసరావు నంబూరి రామారావు ముళ్ళపాటి సీతారాములు సుగ్గలమాధవి కాటేపల్లి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు





## ఉరడీ దంపతులకు ఘన సన్మానం...

**-ఎల్లప్పుడూ పేదలకు అందుబాటులో ఉంటాం సీపీఎం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖమ్మం రూరల ఇటీవల జరిగిన ఏదులాపురం ము న్సిపాలిటీ ఎన్నికల్లో 31 వ వార్డులో ఘన విజ యం సాధించిన సీపీఎం కౌన్సిలర్ ఉరడీ హైమావతి,సీపీఎం జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి దంపతులను బుధవారం ఆదిత్య నగర్ కాలనీవాసులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... హైమావతి గెలుపులో కీలక పాత్ర పోషించిన ఆదిత్య నగర్ కాలనీవాసులకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.కాలనీ వాసులకు ఎల్లవేళలా ఏ సమస్య వచ్చినా సీపీఎం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.తన ఊపిరి ఉన్నంతవరకు పేద ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య నగర్ వాసులు నారపాటి రమేష్,బీరెల్లి అశోక్ రెడ్డి,శంకర్,ఫణి,రాజు, మురళి,కాలనీ మహిళలు నారపాటి నాగేంద్ర,లక్ష్మి,బీరెల్లి రేణుక,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త వాటర్ ట్యాంకును నిర్మించండి త్రాగునీరు ఇవ్వండి

**- మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం కమల్ పాషా.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధి లోని మండల పరిషత్ ప్రాథమిక (ఉర్దు)పాఠశాల నందు శిథిలా వ్యవస్థలో వున్నా వాటర్ ట్యాంక్ వలన రోజు విద్యార్థులు త్రాగునీరు లేక అవస్థ పడుతున్నారు ఈ విషయం గమనించిన సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ రిహన కమల్ పాషా ఆర్ డబ్ల్యూ ఎస్ డి వై ఈ ఈ నీ కలుసుకొని అట్టి సమస్యను వివరించగా ఈ ఈ పాత ట్యాంక్ ను కూల్చివేయటానికి అనుమతి ఇవ్వడం జరిగినది అనంతరం కొత్త ట్యాంకు ఏర్పాటు చేయుటకు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జగన్నాథం శీను, శరత్ చంద్ర నాయకులు పాల్గొన్నారు

## సింగరేణి మండల గ్రామాలనులో రంగులు పూసుకుంటూ సందడి చేస్తున్న యువకులు

**సింగరేణి మండలం పల్లె గ్రామాలలో ఘనంగా హోలీ వేడుకలు ఉత్సాహంగా పాల్గొన్న యువతి,యువకులు..**

**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**



సింగరేణిటకారేపల్లి మార్చి3ఊసింగరేణి మండలోని పల్లె గ్రామాలలో హోలీ పండుగ యువతీ యువకులు ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. సింగరేణి కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన యువకులు యువకులు చిన్న పిల్లలు మధ్యాహ్నం వరకు రంగు జల్లుకుంటూ ఎంతో ఆనందంగా గడిపారు గడిపారు.కారేపల్లి క్రాస్ రోడ్డులో బుధవారం హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండే యువకులు రంగులు చేత పట్టి హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఒకరినొ కరు రంగులు పూలుముకుంటూ సందడి చేశారు.మరి కొంతమంది యువకులు కోడిగుడ్లు,ఇంజన్ ఆయిల్ వంటివి తలపై పోసుకుంటూ, గుడ్లను కొట్టుకుంటూ వేడుకలను జరుపుకున్నారు.చిన్న పెద్ద వయసు సంబంధం లేకుండా అనేకమంది ఈ వేడుకలలో పాల్గొని సందడి చేశారు.

## వాసవి డైమండ్ క్లబ్ ఆధ్వర్యంలో మధుకు ఘన నివాళులు

**వైరా సూర్య ఆర్సి :-**





వైరా వాసవి డైమండ్ క్లబ్ ఆధ్వర్యంలో వైరాలోని డైమండ్ క్లబ్ అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు మిల్లు వద్ద నంబూరు మధు చిత్రపటానికి ఘన నివాళులర్పించారు అనంతరం నంబూరి శ్రీనివాసరావు వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ నంబూరు మధు మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని ఆయన చేసిన సేవలు మరువలేనివని వారి పేర్కొన్నారు ముఖ్యంగా మా అన్న లేని లోటు మా కుటుంబానికి తీరని లోటు అని శ్రీనివాసరావు అన్నారు ఆయన మా కుటుంబానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు అనంతరం వక్తలు మాట్లాడుతూ వాసవి కళ్యాణ మండపం రీ కనెక్షన్ లో మధు చేసిన సేవలు మరువలేని వని ఏ పని చేసినఅంకితభావంతో అత్యంత శ్రద్ధతో పనిని పూర్తి చేసి చూపించగల వ్యక్తి మధుసూదన్ రావు అని వారన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి ప్రభుత్వాసుపత్రి నందు పండ్లను రోగులకు అందించారు ఈ కార్యక్రమంలో వాసవి డైమండ్ క్లబ్ సెక్రటరీ వజినేపల్లి రవి వాసవి కళ్యాణమండపం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు నూకల ప్రసాదరావు కొల్లా రాంబాబు రాయపూడి వెంకటేష్ మిట్టపల్లి వెంకటరమణ కాటేపల్లి రామకృష్ణ కొణతాలపల్లి సుబ్బారావు నంబూరి రామారావు పాల్గొన్నారు

## విద్యుత్ లైన్మెన్ల సేవలు ప్రశ్నించనియం

**- ఘనంగా లైన్మెన్ల దినోత్సవం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

విద్యుత్ లైన్మెన్లు ప్రజలకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని విద్యుత్ శాఖ అధికారులు వ్యాఖ్యానించారు.విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ లైన్మెన్ దినోత్సవాన్ని పెల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెనుబల్లి సబ్ డివిజన్ పరిధిలోని పెనుబల్లి సెక్షన్ లోని విద్యుత్ శాఖలోని లైన్మెన్ల సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలను అందించి వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతికూల వాతావరణంలోనైనా 24 గంటలు అంతరాయం లేకుండా విద్యుత్తు నిరంతరాయంగా సరఫరా చేసేందుకు క్షేత్రస్థాయిలో విద్యుత్ లైన్మెన్ స్థాయిలో పనిచేస్తున్న సిబ్బందిని అభినందించారు. విధి నిర్వహణలో అంకితభావంతో అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెనుబలి విద్యుత్ శాఖ ఏడి ఈ. రామారావు, విద్యుత్ శాఖ ఏఈ రవితేజ, పెనుబల్లి సెక్షన్ విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేత్రదానంతో ఇద్దరు జీవితాల్లో వెలుగులు

**-బండారు నాగమణి నేత్రదానం**





**వైరా రూరల్(సూర్య న్యూస్):-**
అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందిన మహిళ ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపనుంది.బుధవారం స్థానిక వైరా మున్సిపాలిటీకి చెందిన బండారు నాగమణి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యులు నేత్రదానం చేసేందుకు అంగీకరించారు. లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో ఖమ్మం నేతృనిది బృందం ఆమె రెండు కళ్ళను మరో ఇద్దరికి చూపునిచ్చే విధంగా సేకరించి హైదరాబాద్ పంపించినట్టు సంబంధిత బృందం తెలిపారు. కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ ముళ్ళపాటి విజయలక్ష్మి సీతారాములు మాజీ మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్ ఆర్యవైశ్య నాయకులు మెట్టపల్లి నాగి సిపిఎం నాయకులు బొంతు రాంబాబు,పెనుగొండ ఉపేందర్,గజ్జల కృష్ణమూర్తి బండారు రామారావు, భూక్య వీరభద్రం భాస్కరరావు, రంగనాయకులు నాగేశ్వరరావు,సరిత, అనుమోలు భాస్కరరావు చలువాది రమేష్ కవిత నార్ల నవీన్ పద్మజ నాగుబండి రామారావు పోల శ్రీను నూకల ప్రసాద్,పెనుగొండ రామారావు,మిట్టపల్లి కిరణ్, కొల్లా రాంబాబు కొనతాలపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొని నివాళులర్పించినారు.

## ఎంపీ వద్దిరాజును సత్కరించిన ఏదులాపురం కౌన్సిలర్ మొర్రిమేకల



**ఏదులాపురం, సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం జిల్లా ఏదులాపురం మునిసిపాలిటీ 12వ వార్డ్ కౌన్సిలర్ మొర్రిమేకల సత్యనారాయణ తన సన్నిహితులతో పాటు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సత్యనారాయణ ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు.మునిసిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఘన విజయం సాధించిన సత్యనారాయణను ఎంపీ రవిచంద్ర శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ వద్దిరాజును సత్యనారాయణ కలిసిన సందర్భంగా ఆయన వెంట సన్నిహితులు జిల్లపల్లి ఉపేందర్,బట్టు మధు,గోనె వెంకటనారాయణ (పెద్ద గొల్ల),మొర్రిమేకల రోహిత్, బీఆర్ఎస్ వెంకటగిరి శాఖ కార్యదర్శి గోనె ఉపేందర్, మొర్రిమేకల సాయికృష్ణ,గోనె నిఖిల్ తదితరులు ఉన్నారు.

# ఉద్యమాలకు పెన్షనర్లు సిద్ధంకండి

**-ఉపాధ్యాయ,ఉద్యోగులు బాసటగా నిలవాలి**

**-ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు తమకు రావలసిన ఉద్యోగ విరమణ బకాయిలకై ఉద్యమానికి సిద్ధం కావాలని, పెన్షనర్లు చేసే ఉద్యమానికి ఉపాధ్యాయ ఉద్యోగులు బాసటగా నిలవాలని ఎస్జిపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పెన్షనర్లకు పిలుపు ఇచ్చారు.బుధవారం నాడు కృషిభవన్ లో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించి పరిశపుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్ల ఉద్యోగ విరమణ బకాయిలు, ఇతర సమస్యలపట్ల ప్రభుత్వ నిర్లిప్త వైఖరి శోచనీయమన్నారు.ఉద్యోగ విరమణ బకాయిలకోసం రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఉద్యమాలకు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు బాసటగా నిలవాలని పుల్లయ్య కోరారు.రానున్న రాష్ట్ర బడ్జెట్ లో పెన్షనర్ల బకాయిలకై ప్రత్యేకంగా ఇరవై వేల కోట్లు కేటాయించాలని, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా డైరక్టరేట్ ఏర్పాటు చేయాలని, మార్కెట్ కమిటీ మరియు గ్రంథాలయ పెన్షనర్లకు ట్రెజరి ద్వారా పెన్షన్లు చెల్లించాలని ఎస్జిపిఏటి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు పుల్లయ్య తెలిపారు. పదుల సంఖ్యలో పెన్షనర్ల వరుస మరణాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అని, ఇప్పటికైనా పెన్షనర్ల సమస్యలపట్ల ప్రభుత్వం నిర్లిప్త వైఖరి మార్చుకోవాలని, పెండింగ్ డిఆర్ ను పెన్షనర్లకు ఏకమొత్తంగాచెల్లించాలని, పిఆర్సి ని సత్వరం ప్రకటించాలని తమ సంఘం కోరుతున్నట్లు పరిశపుల్లయ్య తెలిపారు.స్వతంత్ర దేశమైన ఇరాన్ లో వందలాది పౌరుల మరణాలకు, ఆదేశ సుప్రీం ఆయతుల్లా ఖమేని తదితరుల మరణాలకు కారణమైన అమెరికా మరియు ఇజ్రాయెల్ యుద్ధోన్మాద చర్యలను సమావేశం నిరసించింది.సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాయలరవికుమార్, అసోసియేట్ అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, మహిళా కార్యదర్శి బోజెడ్ల కృష్ణకుమారి, కార్యదర్శులు రాధాకృష్ణ, ప్రసాదరావు, నాగప్రసాద్, హుస్సేన్, సుధాకర్ పాల్గొన్నారు.

## త్రాగునీటిపై ప్రత్యేక దృష్టి సారించిన పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్



**కల్లూరు సూర్య న్యూస్ మార్చి 4 :**
పుర పరిధి జి డీ పీ పల్లిలో త్రాగు నీటి సమస్య లేకుండా పూర్తి చర్యలు తీసుకొని వచ్చేది వేసవిని దృష్టి లో ఉంచుకొని మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడ కూడా నీటి సమస్య ఉండకూడదని అన్ని నీటి చేతి పంపులు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ బుధవారం వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి తో కలసి గ్రామం అంతా తిరుగుతూ మున్సిపాలిటీ సిబ్బంది తో కలిసి నందు గత రెండు మూడు నెలల నుండి రిపేర్ లో ఉన్న మోటార్ని బాగు చేయిపించి నీటి సరఫరా ఇవ్వడం జరిగిందని మోహన్ తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అజ్మీర లక్ష్మణ్, ఈదర మరేష్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ధరావత్ రవి కుమార్, బానోతు వాసు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు లను సన్మానించిన నోటి కృష్ణారెడ్డి దంపతులు




**కల్లూరు మార్చి 4 (సూర్య న్యూస్)**
కల్లూరు మున్సిపాలిటీ నూతన చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నోటి కృష్ణారెడ్డి దంపతులు ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించి తొలిసారిగా మున్సిపాలిటీ పరిధి 3వ,4వ వార్డులలో పర్యటిస్తున్న సందర్భంగా బుధవారం నోటి కృష్ణారెడ్డి నివాస గృహంలో చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లను శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మొదటి వార్డ్ కౌన్సిలర్ జిల్లెల్ల స్వాతి,2వ వార్డ్ కౌన్సిలర్ బీరెల్లి మాధవరావు,3వ వార్డు కౌన్సిలర్ దాసరి సుధారాణి,4వ వార్డ్ కౌన్సిలర్ రాంబాయి,15వ వార్డ్ కౌన్సిలర్ యాసా నాగమణి శ్రీకాంత్,16వ వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు,19వ వార్డు కౌన్సిలర్ ఖమ్మంపాటి రాధా వీరస్వామిని సన్మానించి అభినందనలు తెలిపారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కేసర చందు రెడ్డి



**కల్లూరు మార్చి 4 (సూర్య న్యూస్)**
మండల పరిధి నారాయణపురం గ్రామంలో కొర్లగూడెం సొసైటీ మాజీ చైర్మన్ కీసర వెంకటేశ్వరరెడ్డి తనయుడు కీసర చందురెడ్డి బుధవారం పలు శుభకార్యాలలో పాల్గొన్నారు.ముందుగా నారాయణపురం గ్రామపంచాయతీ వార్డు సభ్యులు గొల్లమందుల రవికాంత్ కుమార్తె అరవింద హర్ష జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం కొమ్ము మురళి కుమార్తె పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనారోగ్యంతో బాధపడుతున్న గొల్లమందుల శైలేష్ ని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్ యువసేన నాయకులు గొల్లమందల రవికాంత్,కొమ్ము మురళి,నల్లగట్ల గోపాలరావు,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 6న జాబ్ మేళా నిర్వహణ .... జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ రంగం మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు మార్చి 6న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.
మెడ్ ప్లస్ హైదరాబాద్ లో ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు ఫార్మసీ (పిసిఐ) అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 19 వేల నుండి 25 వేల వరకు ఉంటుందని, అలాగే సిఎస్ఏ., జూనియర్ అసిస్టెంట్, ఆడిట్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎస్సెస్సీ, ఇంటర్, ఏదేని డిగ్రీ అర్హత గలవారు అర్హులని, ఎంపికైన వారికి 12 వేల 756 నుండి 14 వేల 500 వరకు వేతనం ఉంటుందని తెలిపారు.మొత్తం 322 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, ఇట్టి ఉద్యోగ ఖాళీలు హైదరాబాద్ లో ఉంటాయని, ఉచిత వసతి కల్పించనున్నట్లు, ఆసక్తి అర్హత గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

# సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు...

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
**-సీఎంఆర్ రైస్ డెలివరీపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**




ఖమ్మం (సూర్య బ్యూరో):
సీఎంఆర్ రైస్ డెలివరీలో ఇబ్బందులు లేకుండా చర్యలు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం సీఎంఆర్ రైస్ డెలివరీ పై గోడౌన్ మేనేజర్ లు, ఎం.ఎల్.ఎస్. పాయింట్ ఇంచార్జి లతో సమావేశం నిర్వహించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రైస్ మిల్లర్లు ఎస్.డబ్ల్యు.సి. లకు సరఫరా చేసే ఏసికే సకాలంలో దింపేందుకు అవసరమైన మేర హామాలీ లను ఏర్పాటు చేయాలని అన్నారు. సిఎంఆర్ రైస్ డెలివరీ ఆలస్యం కాకుండా రైస్ మిల్లర్లకు పూర్తిస్థాయిలో సహకరించాలని అన్నారు. గోడౌన్లకు వచ్చిన స్టాక్ ప్రకారం రైస్ మిల్లర్లకు సరిగ్గా రసీదులను పంపిణీ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్ సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, గోడౌన్ మేనేజర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ సముదాయానికి ఫెన్సింగ్

**-సొంత ఖర్చులతో నిర్మించిన చౌదరి బాబు**



కల్లూరు మార్చి 4 (సూర్య న్యూస్)
మున్సిపాలిటీ పరిధి డబల్ బెడ్ రూమ్ సముదాయానికి చౌదరి హోటల్ యజమాని చల్లగొళ్ళ చౌదరి బాబు మున్సిపల్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం సుమారు రెండు లక్షల రూపాయలు విలువ చేసే ఫెన్సింగ్ నిర్మాణం చేపట్టి బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డబల్ బెడ్ రూమ్ సముదాయ ప్రజలు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికలు పూర్తి అవ్వగానే ఫెన్సింగ్ నిర్మాణం చేపట్టి పూర్తి చేయించారని డబుల్ బెడ్ రూమ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ భాగం నీరజా చౌదరి చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, కౌన్సిలర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోళి పర్వదిన వేడుకలు

**-బిర్ స్ 5వ వార్డ్ బానోత్ మోహన్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు**



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :
చిగురించే ఆకులు వికసించేపుష్పాలతో వసంత రుతువు ఆగమనంతో ప్రకృతి అంతా రంగు రంగుల పూలతో సయానందకరంగా ఉంటుంది. మనిషి జీవితంలో కూడా కష్టసుఖాల కలబోత కాని మనిషి జీవితం రంగుల మయం కావాలి అని.. ప్రకృతి ఇచ్చేసాంకేతంగా దీనిని చెప్పుకోవచ్చు.రంగు రంగుల పండుగ హోలీ రంగులు చల్లుకుంటూ మండలంలో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హోలీ పండుగను ప్రపంచ వ్యాప్తంగా ఉండే హిందువులు అందరూ ఆనందంగా జ దుపుకునే పండుగ హోలీ హోలీ అంటే అగ్ని, అగ్నితో పునీతమైంది అని ఆ ర్థం.హోలీనే కాముని పున్నం రంగుల పండుగ. వసంత రుతువుకు స్వాగతం పలుకుతూ చేసుకునే పండుగ కాబట్టి దీనిని వసంతోత్సవం అని కూడా అంటారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో జరుపుకుంటాం. మన భారతీయ సంస్కృతిలో భాగంగా.. ఎలాంటి పర్వదిన మైనా మండలంలో అత్యంత ఉల్లాసంగా.. ఉత్సాహం గా జరగాల్సిందే. జనవాయి వస్తున్న సాంప్రదాయ పండుగలలో భాగంగా, అన్నివర్గాల ప్రజలు ఆనం దోత్సవాల మధ్య జరుపుకునే సప్తవరణ శోభితమైన..” నిలక్షణమైన పండుగ. వసంత శోభితో రంగుల కేళీ హోలీ పండుగ మంగ ళవారం హోలీ వేడుకలు మండలంలో అంబరా న్నంటాయి. ఉదయం నుండే చిన్నారులు, పెద్దలు..మహిళలు.. పురుషులు భేదంలేకుండా.. కుల మతాలకు అతీతంగా వివిధ రంగులు చల్లుకుంటూ కేరింతలుకొడుతూ రంగులు చల్లుకున్నారు. యువకులు బైకులు మీద తిరుగుతూ రంగులుచల్లు కుంటూ స్నేహితుల వద్దకువెళ్లి శుభాకాంక్షలు తెలుపుకుంటూ హోలీ వేడుక లు జరుపుకున్నారు. కాలనీలోని ప్రధాన కాడళ్ల వద్దకు కాలనీవాసులు చేరు కొని రంగులు చల్లుకున్నారు. పెదతాండ 5వ వార్డ్ చిన్నారులకు అవధులు లే కుండా పోయింది. ఈ ఫెస్టివల్ను కామ దహనం లేదా కాముడి పౌర్ణమి అని కూడా పిలుస్తారు. ఉదయం ఆరు గంటం నుండి.. హోలీ వేడుకలతో మండ లం మొత్తం రంగుల మయంగా మారిపోయింది. వాడవాడలా హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. అదే విధంగా రాధాకృష్ణుల కళ్యాణం దినోత్సవం పుర స్కరించుకొని మండల పరిధిలోని దేవాల యాలలో అభిషేక కార్యక్రమాలు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బానోత్ మోహన్, రవి,సైదులు చిన్నారులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సహకారంతో... స్మశాన వాటిక పరిశుభ్రం



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:
సత్తుపల్లి శివారులో గల హిందూ స్మశాన వాటిక పిచ్చిమొక్కలతో అపరిశు భ్రంగా తయారైంది. ఫలితంగా అక్కడ దహన సంస్కారాలకు వెళ్లేవారు పడుతున్న ఇబ్బందులను స్థానిక లయన్స్ క్లబ్ నిర్వాహకులు గోగడ రవికుమార్, మందపాటి ప్రభాకర్ రెడ్డి తదితరులు గుర్తించారు. సమస్యను స్థానిక సింగరేణి జీఎం శ్రీ ని వాసరావు, ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద, మేనేజర్ రాజేశ్వరరావు దృష్టికి తెచ్చారు. ఈ ప్రాంగణం శుభ్రం చేసేందుకు సింగరేణి అధికారులు జేసీబీ యంత్రాలను సమకూర్చారు. దీంతో ప్రస్తుతం ఆ ప్రదేశం పరిశుభ్రంగా మారింది. ఈ ప్రదేశంలో మట్టి పోసి, డ్రిప్ సౌకర్యము కల్పించి అందమైన మొక్కలు పెంచనున్నట్టు లయన్స్ నిర్వాహకులు తెలిపారు.

# మైనర్‌కు ట్రాక్టర్ ఇచ్చిన ఘటనపై కేసు నమోదు




చింతకాని సూర్య మేజర్ న్యూస్:
మండల పరిధిలో ఈనెల 1వ తేదీన జరిగిన రెండు ట్రాక్టర్ల ప్రమాద ఘటనలో మృతి చెందిన యువకుడు మైనర్‌గా గుర్తించినట్లు ఎస్ఐ వీరేందర్ తెలిపారు.బోనకల్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన శ్రీరామ నాగయ్య ప్రమాదంలో మృతి చెందగా, మొదట ఆయన తల్లి శ్రీరామ పుల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదులో ఆధార్ కార్డు ఆధారంగా నాగయ్యకు 19 సంవత్సరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.అయితే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నాగయ్య విద్యాసంబంధిత పత్రాలను పరిశీలించగా, టెన్త్ క్లాస్ మెమో ప్రకారం అతనికి 16 సంవత్సరాలు మాత్రమే ఉన్నట్లు తేలింది. దీంతో మృతుడిని మైనర్‌గా గుర్తించారు.మైనర్‌కు వాహనం ఇవ్వడం చట్ట విరుద్ధం కావడంతో, అతనికి ట్రాక్టర్ ఇచ్చిన వ్యక్తిపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ వీరేందర్ వెల్లడించారు.

# పనికి తగిన ప్రతిఫలం దక్కాలి..

**-సింగరేణి వీవోఏల నూతన సంఘం ఏర్పాటు..**



సింగరేణి సూర్య మేజర్ న్యూస్
సింగరేణిటకారేపల్లి మార్చి 3ఊమండలంలోని గ్రామాలలో సంఘాల బలోపేతం, మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామ సమాఖ్య సహాయకుల(వీవోఏ )కు పనికి తగిన ప్రతిఫలం దక్కటం లేదని వీవోఏల సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు బొడ్డుపల్లి వసంత, ఈసం నాగమణి లు ఆవేదన వ్యక్తం చేశారు. బుదవారం కారేపల్లిలో సింగరేణి మండల వీవోఏ లు కొత్తగా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సంఘం ద్వారా వీవోఏ ల సమస్యలు పరిష్కారంకు కృషి చేయటంతో పాటు సెర్ఫ్ ప్రాజెక్టు ద్వారా ఇచ్చే ఆదేశాలను వెంటనే అమలు చేయటానికి కృషి చేస్తామన్నారు.వీఏవో లకు ప్రభుత్వమే పూర్తి వేతనాలు చెల్లించాలని కోరారు.అనంతరం నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షురాలిగా బొడ్డుపల్లి వసంత, కార్యదర్శిగా ఈసం నాగమణి,కోశాధికారిగా చీకుర్తి సుజాత లను ఎన్నుకున్నారు. అనంతరం సంఘ బాధ్యులు సింగరేణి మండల ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు కు వినతి ప్రతం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం మహిళా నాయకులు పీ.మమత,బీ.సింధుజ, వై.కళ్యాణి,పి.రమాదేవి, జీ.మోహన్,టీ.లలిత, కే.వెంకటేశ్వర్లు, కే.మంగతాయి, ఎన్.అనూష,సీహెచ్. లక్ష్మీపీ.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 05 మార్చ్ 2026

# ఇల్లందులో ఘనంగా హోలీ రంగుల కేళి వేడుకలు

## - చెడు పై మంచిని జయించిన రోజు హోలీ పండగ







**ఇల్లందు ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)-**
పురాణాల్లో చెప్పిన విధంగా చెడుపై మంచిది జయించిన రోజైన హోలీ పండుగ వేడుకలను ఇల్లందు పట్టణ ప్రజలు బుధవారం నాడు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి రంగులు చేత బూని ఒకరిపై ఒకరు చల్లుకుంటూ ఆనందోత్సవాల మధ్య డాన్సులు చేస్తూ వేడుకలను జరుపుకున్నారు. సోమవారం రాత్రి హోళికా దహనం కార్యక్రమాన్ని పట్టణ పురవీధుల్లో ఘనంగా నిర్వహించారు. అయితే మంగళవారం చంద్రగ్రహణం ఉండటంతో ప్రజలు హోలీ వేడుకలను వాయిదా వేయడం జరిగింది. తిరిగి బుధవారం ఉదయం నుండి పిల్లలు, పెద్దలు, యువకులు, భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ప్రాణాంతకమైన కెమికల్ మిక్సింగ్ రంగులను ప్రభుత్వం నిషేధించడంతో ఈసారి సాధారణ రంగులను మాత్రమే వేడుకల్లో ఉపయోగించారు. పట్టణంలోని అంబజార్ వీధిలో మార్వాడి సమాజ్ వారు సాంప్రదాయ దుస్తుల్లో నృత్యాలు చేస్తూ హోలీ వేడుకలను జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు మంగళవారం నాడు సెలవు ఉండడంతో చంద్రగ్రహణం అనంతరం కొన్నిచోట్ల హోలీ వేడుకలను జరుపుకున్నారు. యువకులు జట్లు జట్లుగా ఏర్పడి తమ స్నేహితుల ఇళ్లకు వెళ్లి రంగులు, గులాల్ చల్లారు. సింగరేణి మర్చంట్ అసోసియేషన్, హమాలి వర్కర్స్, ఆటో వర్కర్స్, కూరగాయల వ్యాపారస్తులు, విద్యాసంస్థలు, సింగరేణి కార్మికులు హోలీ వేడుకలను ఆందోత్సవాలతో జరుపుకున్నారు. పట్టణంలోనీ అనేక ఇళ్లలో కుటుంబ సమేతంగా కూడా వేడుకలు జరుపుకున్నారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బానోతు రాంబాబు ఆధ్వర్యంలో కొమరవరం, మాణిక్యారం గ్రామాల ప్రజలు హోలీ వేడుకలను జరుపుకున్నారు.

**-నూతన కౌన్సిలర్ల హోలీ వేడుకలు**

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన కౌన్సిలర్లు, చైర్ పర్సన్ కిరణ్ మిత్ర , వైస్ చైర్మన్ రాజు లు వారి వారి వార్డులో హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కౌన్సిలర్ లు విజయభారతి, రాధా కమల్ కోరి, గొపగాని రాజు, రేఖ స్వరూప, గందె పద్మ, మొగిలి లక్ష్మి, రంప రమ్య, దండు సారయ్య, ఉపేంద్ర, సోనీ బాయ్ కోరి, ఉ ల్లంగి విజయలక్ష్మి, కాబోలు స్వాతి, జాఫర్, శివకిరణ్, చనగరపు శృతి తదితరులు ఆనందోత్సవాల మధ్య హోలీ రంగుల కేలి వేడుకలను జరుపుకున్నారు.

---

# విలువలతో కూడిన రాజకీయాలు వెంకటరెడ్డి సొంతం..

## -వెంకట్ రెడ్డి వర్ధంతి సభలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి10 వర్ధంతికార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా పేదలపాటి పెన్నిధిగా పేరు తెచ్చుకొని నమ్మిన కాంగ్రెస్ పార్టీలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా పార్టీని వదలకుండా తుది శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలో సేవ చేశారని నమ్మిన కాంగ్రెస్ కార్యకర్తలు ను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చారని ఈ సందర్భంగా పేర్కొన్నారు పార్టీలకతీతంగా అందరి అభిమాన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని గిరిజన తండాలలో లంబాడ వెంకన్నగా పేరుపొంది ఈ జిల్లాలో గతకాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా కృషి చేశారని పోడు పట్టాలు ఇప్పించడమే కాకుండా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించారని ఈ సందర్భంగా పేర్కొన్నారు ప్రతి ఒక్కరు కూడా వారి ఆశయ సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి మాజీ ఎంపిటిసి సభ్యులు రాంరెడ్డి జగన్నాథరెడ్డి మాజీ డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్. పిఎసిఎస్ కొండాయిగూడెం మాజీ అధ్యక్షులు దని యాకుల హనుమంతరావు జిల్లా కాంగ్రెస్ నాయ కులు మద్దినేని రమేష్ చౌదరినల్లమోతు లక్ష్మయ్య నాయకులు దేవుళ్ళ రామకృష్ణ ఇల్లందుమార్కెట్ కమిటీ డైరెక్టర్ మా లోతు భావు సింగ్ నల్లమోతు వెంకట నరసయ్య బొడ్డు లక్ష్మీనారాయణ తోటకూరి శివయ్య.ఎరుకల రమేష్, కొత్త లింగాల సర్పంచ్ శీను. వివిధ గ్రామాల సర్పంచులు తదితరుపాల్గొన్నారు..

# డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం : ట్రాఫిక్ ఇన్స్పెక్టర్




**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ రెండో విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా..ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నగరంలోని ఎంటీఆర్ సర్కిల్ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.

# భద్రాద్రి రామయ్యకు గోటి తలంబ్రాలు....



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**
ఈనెల 27న శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో రాములోరి కళ్యాణానికి గోటి తలంబ్రాలను అన్నపురెడ్డిపల్లి సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ సభ్యులు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు మండల కేంద్రంలో గ్రామ సేవ చేసి తలంబ్రాలను భద్రాచలం తరలించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న భక్త బృందం రామయ్య సన్నిధిలో జరిగే కళ్యాణ తంతులో మన గ్రామానికి చెందిన తలంబ్రాలు ఉండాలని, లోక కళ్యాణం కోసం పండితులు చేస్తున్న మంచి కార్యక్రమంలో మనం పాలుపంచుకోవాలని ఉద్దేశంతో వరి ధాన్యాలతో అత్యంత భక్తి నిష్టలతో గోటి తలంబ్రాలు తయారు చేశారని, ఆ తలంబ్రాలను ప్రతి ఏటా భద్రాచలం రాముల వారి దేవస్థానములో సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిల్లపల్లి వెంకటేశ్వరరావు, నాగళ్ళ నరసింహారావు, గాజుల రాంబాబు, పలు గ్రామాల భక్త బృందం, తదితరులు, ఉన్నారు.

# భద్రాచలం పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



**భద్రాచలం ఆర్ సి సూర్య (మేజర్ న్యూస్ ):-**
భద్రాచలం పట్టణం కాంగ్రెస్ పార్టీతోనే అబి వృద్ధి జరుగుతుందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణ,ఉపసర్పంచ్ రత్నం కవిత అన్నారు. ఈ నేపథ్యంలో పట్టణ అభివృద్ధిలో భాగంగా పలు కాలనీలలో రోడ్లు, డ్రైనేజీ పనులకు బుధవారం వారు శంకుస్థాపన చేసారు. అనంతరము ఎమ్మెల్యే మాట్లాడుతూ భద్రాచలం పట్టణం అభివృద్ధి తప్పకుండా జరుగుతుందని ప్రతి కాలనీలో డ్రైనేజీలు, రోడ్లు, భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధికి ప్రభుత్వ ప్రణాళిక సిద్ధం చేసిందని అభివృద్ధి ఖాయం అని, ప్రజాసమస్యలే లక్ష్యశీ పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రజలు ఆందోళన పడవద్దని ఆయన పేర్కొన్నారు.అనంతరం, ఎమ్మెల్యే డా, తెల్లం వెంకట్రావు, సర్పంచ్ పూనెం కృష్ణ , ఉపసర్పంచ్ రత్నం కవిత ను, 4వ,6వ,12వ వార్డు సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ యువజ న నాయకులు రమాకాంత్, నాలుగవ వార్డు బండారు శరత్, ఆరవ వార్డు అబ్బి నేని వినీల రాణి, 12వ వార్డు కారం దుర్గారావు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యానికి బలం బాలమృతం

## :-కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు





**వైరా రూరల్(సూర్య న్యూస్):-**
చిన్నారుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు బాల బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం బాల్యానికి బలమని 11వ వార్డు కౌన్సిలర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ చిన్నారుల్లో వయసు తగిన బరువు,ఆకలి లేకపోవడం,ఎదుగుదల వంటి లక్షణాలతో ఇబ్బంది పడే చిన్నారులకు బాలా మృతం ప్లస్ అవుతుందని తెలిపారు. అనంతరం వారి చేతుల మీదుగా చిన్నారులకు బాలామృతం,గుడ్లు అందజేసి పోషణపై చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించి,చిన్నారుల బరువు ఎత్తులను పరిశీలించి,ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్ దారెల్లి పవిత్ర, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవతి,అంగన్వాడి టీచర్లు సుజాత,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవి ఉత్తర తెలంగాణ కు కేటాయించాలి

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధారా రమేష్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఎన్నికల ప్రక్రియ కొరకు హైదరాబాద్ కోర్టు పి. బాల గోపేంద్రనాథ్ అడ్వకేట్ ను కమిషనర్ గా నియమించడం జరిగింది. ఈ ఎన్నికల ప్రక్రియ కొరకు అడ్వకేట్ కమిషనర్ ఒక ప్రకటన ద్వారా సూచనలు అభ్యంతరాలు తెలియవలసిందిగా కోరారు. 2015 వ సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా దక్షిణ తెలంగాణ వారు మాత్రమే ఉన్నారని మహాసభ బైలా ప్రకారం జరిగే ఎన్నికలకు రొటేషన్ పద్ధతిలో ఉత్తర, దక్షిణ తెలంగాణ వారికి కేటాయించాల్సి ఉందని తెలిసింది. కాబట్టి ఈసారి ఉత్తర తెలంగాణకు కేటాయించవలసిందిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య నాయకులు హైదరాబాద్ చింతలబస్తీలోని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యాలయంలో అడ్వకేట్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా రమేష్, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు దోసపాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి చారుగుండ్ల వెంకట లక్ష్మీ నరసింహారావు, కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ల రాధాకృష్ణమూర్తి, మాజీ ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మాశెట్టి వరప్రసాద్ ఖమ్మం పట్టణ అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాసరావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొని నివాళి అర్పించిన మారగాని



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-అన్నపురెడ్డిపల్లి పట్టాదారులు కాళ్ళురి రుక్మానాధరావు సతీమణి లలితా దేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మండల కేంద్రంలోని వారి స్వగృహంలో ఆమె దశదినకర్మ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో హరిహరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు- శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ సున్నం లలిత, శివాలయ పాలకమండలి చైర్మన్ మల్లెల నరసింహారావు, ఉప సర్పంచ్ మారగాని అశోక్, మాజీ ఉపసర్పంచ్ జంగాల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు మడివి సూర్యం, గ్రామ పెద్దలు చల్లా రమేష్, గాదెసత్యం, బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఈదూరి దేవి బాలకిరణ్ శర్మ, ఎమ్మెస్సార్ యూత్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# నూతన ప్రజాప్రతినిధులు పారదర్శకంగా నిబద్ధతతో పనిచేయాలి

**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రంలో మల్లారం రైతు వేదికలో నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యులుగా గెలుపొందిన అభ్యర్థులకు మండల స్థాయిలో మూడు విడతలుగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ శిక్షణ కార్యక్రమాల మొదటి విడత తరగతులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతీ వ్యవస్థ గ్రామాల అభివృద్ధికి మొదటి మెట్టు అని పేర్కొన్నారు. అభివృద్ధి పరిశు భ్రత, తాగునీరు, విద్య, ఆరోగ్యం, వంటి అంశాలలో వార్డు సభ్యుల పాత్ర ఎంతో ముఖ్యమని వివరించారు.ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి ప్రజాప్రతినిధి కర్తవ్యమని, గ్రామాల్లో పారదర్శకంగా నిబద్ధతతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయాలని గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా సమన్వయంతో పరిష్కరించాలని పిలుపునిచ్చారు.మూడువిడతలుగా నిర్వహించనున్న ఈ శిక్షణలో గ్రామపాలన విధానం నిధుల వినియోగం అభివృద్ధి పనుల పర్యవేక్షణ గ్రామసభల నిర్వహణ వంటి అంశాలపై పూర్తి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రవికుమార్, ట్రైనింగ్ ఆఫీసర్లు రాజేశ్వరరావు,రామ్మూర్తి, మేజర్ సర్పంచ్ పగడాల రమాదేవి, చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి

**-ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి పుల్లారావు**

**-సీనియర్ నాయకులు పొడియం నరేందర్**



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని బూర్గంపాడు తహసీల్దార్ వినతిపత్రం అందజేశారు.అనంతరం ఉద్యమనాయకులు పొడియం నరేందర్, మామిడి పుల్లారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇస్తానన్న 250 గజాల స్థలం, ఫెన్షన్, గుర్తింపు కార్డులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వెంటనే అమలు పరిచి ఉద్యమకారులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# గుండాల బతుకమ్మ ఘాట్ అభివృద్ధి

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- గుండాల ఊర చెరువు పై మినీ ట్యాంక్ బండ్, లైటింగ్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఎన్నికల సమయంలో హామీ పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గతంలో హామీ ఇచ్చారు. హామీలో భాగంగా ఎమ్మెల్యే పాయం ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రానికి ఇరిగేషన్ డి ఈ సంపతి వెంకటేష్, ఏఈ పృధ్వి లతోపాటు వారి బృందం గురువారం గుండాల ఊర చెరువు కట్టను, బతుకమ్మ ఘాటును సర్వే చేశారు. త్వరలో గుండాల మండల కేంద్రంలో మినీ ట్యాంక్ బండ్, లైటింగ్ నిర్మాణం చేస్తూ బతుకమ్మ ఘాట్ ను అభివృద్ధి చేసి మండలంలోని మహిళలకు, యువతి, యువకులకు అహలదకరమైన వాతావరణం అందించుటకు తను ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వీటి నిర్మాణాలకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పి వి ఆర్ - పి ఎస్ ఆర్ మండల కోఆర్డినేటర్ ఎస్కే ఖదీర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వాంకుడోత్ బికోజి, సిపిఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, గుండాల పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, పంచాయతీ కారోబార్ తవిడిశెట్టి నాగరాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఆత్మీయుని పెళ్లికి మాజీ ఎమ్మెల్యే రేగా హాజరు

**-కొత్తజంటను ఆశీర్వదించిన రేగా**

మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- అభిమానించే ఆత్మీయులు అంటే ఆయనకెంతో ఇష్టం.తన అనుచరులను అన్న దమ్ముల్లా భావించి వారిని కంటికి రెప్పలా కాపాడుకునే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు బుధవారం మణుగూరు బొంబాయి కాలనీలోని గోల్డెన్ ఫంక్షన్ హాల్ ఆత్మీయుని వివాహానికి హాజరై మనస్పూర్తిగా ఆశీర్వదించారు.రేగా కాంతారావు అత్యంత ఆత్మీయుడు, అభిమాన నాయకుడు అయిన కార్తీక్ వివాహం ఎంతో వైభవంగా జరిగింది.నూతన వధూవరులను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకుంటూ మనసారా ఆశీర్వదించారు.



# నూతన కలెక్టర్ ని కలిసిన దాట్ల సందీప్

**- పలు సమస్యల పరిష్కారానికై వినతి**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) - కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని17 డివిజన్ కాంగ్రెస్ నాయకులు దాట్ల సందీప్ జిల్లాకు నూతన కలెక్టర్ గా విచ్చేసిన అంకిత్ ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి కలెక్టర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 17వ డివిజన్ పరిధిలోని సింగరేణి క్వార్టర్స్ , డివిజన్లో కోతుల బెడద, మంచి నీటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ 17వ డివిజన్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి మన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బత్తిని రాజశేఖర్, దాట్ల శ్రావణ్ కుమార్, నిమ్మల రంజిత్, ఎల్లప్ప, నిమ్మల కార్తీకి, పోతాన్, చింటూ, ఏవీ నరేష్, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణను

# సమర్ధవంతంగా అమలు చేయాలి

**-పాఠశాలలు, వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ అవసరం**

**-జిల్లా కలెక్టర్ అంకిత్**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టనున్న 99 రోజుల కార్యాచరణను సమర్ధవంతంగా, సమన్వయంతో అమలు చేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ముందుగా జిల్లా



అధికారులతో సమగ్ర దిశానిర్దేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్లు, వార్డు అధికారులు తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 6 నుండి జూన్ 12 వరకు వివిధ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. మార్చి 6 నుండి మార్చి 15 వరకు పరిసరాల పరిశుభ్రత, ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ల పరిష్కరణ అంశంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ ఫైళ్ల వేగవంతమైన పరిష్కారం, రికార్డుల సక్రమ నిర్వహణ, ప్రజలకు సమయానుకూల సేవలందించడం లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో తడి--పొడి చెత్త వేరు సేకరణ, పిచ్చి మొక్కల తొలగింపు, బహిరంగ ప్రదేశాల్లో చెత్త నిర్మూలన, ప్రభుత్వ భవనాల శు భ్రత కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 6 నుండి ఏప్రిల్ 11 వరకు ఆరోగ్యం -- ఆరోగ్యకరమైన ప్రారంభాలు, ఆశాజనకమైన భవిష్యత్తులు అంశంపై ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు, వైద్య పరీక్షలు, గర్భిణీలు మరియు చిన్నారులకు ప్రత్యేక పర్యవేక్షణ, పోషకాహార అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఏప్రిల్ 13 నుండి ఏప్రిల్ 18 వరకు సురక్షితంగా చేరుకోండి కార్యక్రమం హోం, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, హెల్మెట్--సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 25 వరకు సంక్షేమం అంశంపై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు మరియు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు స్థితిపై సమీక్షలు నిర్వహించి, లబ్ధిదారులకు పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు పిల్లల భద్రత, రక్షణ - డ్రగ్స్‌కు నో కార్యక్రమం పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాల రూపంలో అమలు చేయబడుతుందని చెప్పారు. మే 4 నుండి మే 9 వరకు రైతులు, వ్యవసాయం అంశంపై వ్యవసాయ, రెవెన్యూ, నీటిపారుదల, విద్యుత్ శాఖలు సమన్వయంతో రైతులకు సాగు సలహాలు, ఎరువులు--విత్తనాల లభ్యత, సాగునీటి సరఫరా, నిరంతర విద్యుత్ సరఫరా అంశాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మే 11 నుండి మే 16 వరకు విద్య అంశంపై పాఠశాలల మౌలిక వసతులు, పరిశుభ్రత, విద్యార్థుల హాజరు, బోధన నాణ్యతపై సమీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. మే 18 నుండి మే 23 వరకు యువత, క్రీడలు అంశంపై క్రీడా పోటీలు, యువజనోత్సవాలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు చేపట్టాలని సూచించారు. మే 25 నుండి మే 30 వరకు మహిళలు అంశంపై మహిళా సాధికారత, స్వయం ఉపాధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం, రుణాల సద్వినియోగంపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జూన్ 1 నుండి జూన్ 12 వరకు పర్యావరణం అంశంపై వృక్షారోపణ, ప్లాస్టిక్ నియంత్రణ, పచ్చదనం పెంపు కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఈ 99 రోజుల కార్యాచరణ గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో ఐదు దశల్లో అమలు చేయబడుతుందని తెలిపారు. మార్చి 6న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో కార్యాచరణపై గౌరవ మంత్రుల సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని వెల్లడించారు. సంబంధిత శాఖల అధికారులు పూర్తి వివరాలతో సిద్ధంగా హాజరుకావాలని ఆదేశించారు. మార్చి 6 నుండి 16 వరకు నిర్వహించనున్న పరిశుభ్రత కార్యక్రమాలపై ప్రత్యేక దిశానిర్దేశం చేస్తూ ప్రతి గ్రామం, మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్లు, రహదారుల వెంట పిచ్చి మొక్కల తొలగింపు, చెత్త నిర్మూలన, తడి--పొడి చెత్త వేరు సేకరణను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో 100 శాతం పన్ను వసూళ్ల లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అన్నారు .మహిళా సంఘాల రుణాల పంపిణీ లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, తక్కువ వసూళ్లు ఉన్న మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ల స్థాపన, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు, శ్రీనిధి రుణాల 100 శాతం వసూళ్లపై కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ పరిధిలోని పాఠశాలలను నిరంతర పర్యవేక్షణలో ఉంచి వసతి గృహాల్లో భోజన నాణ్యత, పారిశుద్ధ్య పరిస్థితులను ప్రతిరోజూ తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల పర్యవేక్షణ పూర్తి బాధ్యత సంబంధిత అధికారులపైనే ఉంటుందని స్పష్టం చేశారు. వార్డు అధికారులతో మాట్లాడుతూ తమ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల మంజూరు స్థితి, గ్రౌండ్ లెవెల్ పురోగతి, పెండింగ్ కారణాలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, చెత్త వాహనాలు, డ్రైనేజీ విస్తరణ వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం అత్యంత ముఖ్యమైన అంశమని, అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రతిరోజు నిర్వహించిన కార్యక్రమాల పూర్తి వివరాలను రోజువారీ ప్రగతి నివేదికల రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారీగా పురోగతి, సమస్యలు, తీసుకున్న చర్యలు తదితర వివరాలు సమగ్రంగా నివేదికలో పొందుపరచాలని సూచించారు. కార్యక్రమం అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నలిని, ఆర్ అండ్ బి నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, ఎస్సీ సంక్షేమ శాఖ శ్రీలత సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన ప్రభువే..శరణమయ్యప్ప



మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)- మణుగూరు మండలంలోని అయ్యప్ప స్వామి పీఠాల గురు స్వాములు, కమలాపురం అయ్యప్ప భక్తబృందం ఆధ్వర్యంలో శ్రీ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రమైన ఉత్తరా నక్షత్రం జన్మదినం సందర్భంగా కమలాపురం గ్రామంలోని రామాలయంలో బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ అయ్యప్ప స్వామికి విశేషమైన ఉత్తరా నక్షత్ర పూజలు నిర్వహించారు. మణుగూరు మండలంలోని అయ్యప్ప స్వామి పీఠాల గురు స్వాములు సహకారంతో ప్రతి నెలలో వచ్చే అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రం ఉత్తరా నక్షత్రం రోజున వివిధ పీఠములలో మహా అన్నదాన కార్యక్రమం చేయడం జరుగుతుందని గురుస్వాములు తెలియజేశారు .అన్నదాన కార్యక్రమాల్లో ముందుగా అర్చకులు గణపతి మంత్రోచ్ఛారణతో అయ్యప్ప స్వామి వారి విగ్రహానికి ప్రతిష్టించి పుష్పాలతో అభిషేకం చేసి పూలమాలలు వేసి కన్నుల పండుగగా అలంకార ప్రియుడిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. వడ్డించిన వంటకాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అయ్యప్పస్వామి మాలలు ధరించినప్పుడే అయ్యప్ప మహిమలు గుర్తు చేసుకుంటున్నామని.. అలాకాకుండా ప్రతి నెలలో వచ్చే ఉత్తరా నక్షత్రం అయ్యప్ప స్వామి వారి జన్మ నక్షత్రంగా భావించి ప్రతిరోజు అయ్యప్ప స్వామి వారిని తలుచుకునే విధంగా మండలంలోని పీఠాల గురు స్వాములు సంకల్పించి మహా అన్నప్రసాద కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగిస్తున్నామని తెలిపారు .అయ్యప్ప స్వామి వారి మహా ప్రసాదం స్వీకరించిన భక్తులకు అయ్యప్ప దీవెనలు మెండుగా ఉండాలని ఆశీర్వదించారు.

## గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ శిబిరం.

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- వార్డు సభ్యులు సమిష్టి భాగస్వామ్యంతో కలిసి పని చేసినప్పుడే గ్రామపంచాయతీ అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఎంపీడీవో బొగ్గ నారాయణ అన్నారు. బుదవారం జగన్నాథపురం రైతు వేదిక నందు గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి మాట్లాడడం జరిగింది. గ్రామపంచాయతీలో పాలక వర్గం అయిన సర్పంచ్, వార్డు సభ్యులు వారి విధులు, బాధ్యతలు తెలుసుకొని గ్రామ అభివృద్ధికి సహకరించాలని సూచించారు. పంచాయతీకి నిధులు, ప్రభుత్వ పథకాల గురించి, పంచాయతీ స్థాయిలో పనిచేసే సిబ్బంది విధులు కూడా తెలిసి ఉండాలని సూచించారు. ప్రతి వార్డు సభ్యులు కూడా ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీఓ పోరండ్ల రంగా, శిక్షణా నిర్వాహకులు కార్తీక్, ఉదయ్, రాంబాబు, సాంబశివరావు, కార్యదర్శులు మోసెస్ కుమార్, నరేష్, బాబా, నవీన్, పరుశురాం, వంశీ, ఎల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# విధ్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోటేకులపల్లి కాంప్లెక్స్ లెవల్ బాలమేళ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మెరుగు శ్రీనివాస్ ,కాంప్లెక్స్ సెక్రటరీ బాణోత్ లక్ష్మా ఆధ్వర్యంలో ఘనంగా బుధవారం నిర్వహించినట్లు తెలిపారు.ఒకటవ తరగతి నుంచి ఐదోవ తరగతి వరకు ప్రభుత్వ బడులో ప్రాథమిక స్థాయిలో రాయటం, చదవటం తో పాటు మౌలిక, గణిత భావనల అభివృద్దే లక్ష్యంగా విధ్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరచడానికి, పిల్లల చేత కథలు చెప్పించడం, ఆటలు, పాటలు, సృజనాత్మక ప్రదర్శనలు లక్ష్యంగా బాలమేల నిర్వహించటం జరుగుతుందన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. భద్రాద్రి జిల్లా స్థాయిలో టేకులపల్లి కాంప్లెక్స్ నుండి బహుమతులు అందుకున్న వాగొడ్డు తండ ఉపాధ్యాయులు బాణోత్ లక్ష్మా, రోళ్ళ పాడు ఉపాధ్యాయులు మంగీలాల్ , మండల ఉత్తమ ఉపాధ్యాయులు రాంబాబు, వెంకట్రాం, సుజాత, నరేష్, హతి రాంల ను శాలువాతో సత్కరించారు. రోళ్ల పాడువిధ్యార్థులు నృత్య ప్రదృనలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ నుండి పన్నెండు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు బుటాసింగ్, వీరన్న, పద్మా, ఉమ, మమత , వాళ్ళమ్మ, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులపై దృష్టి సారించిన కార్పొరేటర్ దావూద్

### - దగ్గరుండి డ్రైనేజీల శుభ్రం చేయిస్తున్న కార్పొరేటర్




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 58వ డివిజన్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని డివిజన్ కార్పొరేటర్ దావూద్ స్వయంగా దగ్గరుండి శుభ్రం చేయిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే సూర్య ప్యాలస్ నుండి సింగరేణి ప్రధాన ఆస్పత్రి కి వెళ్లేఇరువైపులా డ్రైనేజీల్లో చెత్త చెదారం పేరుకుపోవడంతో దుర్వాసనలు వెదజల్లుతున్నాయి. ఈ విషయంపై ఆ ప్రాంత ప్రజలు కార్పొరేటర్ దావూద్ కి ఫిర్యాదు చేయడంతో ఆయనే స్వయంగా దగ్గరుండి పారిశుధ్య కార్మికులతో డ్రైనేజీలు శుభ్రం చేయించారు. మురుగలువల శుభ్రం చేస్తున్న దృశ్యాన్ని ఆ డివిజన్ పరిధిలోని ప్రజలు చూసి కార్పొరేటర్ కు అభినందనలు తెలిపారు. కార్పొరేటర్ గా ఎన్నికైన దావూద్ నెల రోజుల్లోపులో పరిశుద్ధ కార్యక్రమాలపై దృష్టి సాధించటం పట్ల పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ఈ విషయంపై దావూద్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహింప చేస్తున్నామన్నారు.

## బైక్ అదుపుతప్పి పీవైఎల్ నేతకు తీవ్ర గాయాలు



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం, ఇల్లందు ప్రధాన జాతీయ రహదారిలో బైక్ అదుపుతప్పి కిందపడి పి వై ఎల్ .రాష్ట్ర సహాయ కార్యదర్శి. నోముల భానుచందర్ కు తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం జరిగింది. టేకులపల్లి మండల పరిధిలో హోలీ వేడుకలు ముగించుకుని, బైక్ పై ఇంటికి వస్తుండగా వెంకట్యా తండా సమీపంలో వాహనం అదుపుతప్పి కింద పడిపోయారు. గమనించిన స్థానికులు తక్షణమే 108 అంబులెన్స్ లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ప్రతానం వేడుకకు హాజరైన మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు



దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) మండలపరిధిలొని పార్కలగండి గ్రామనికి చెందిన కురసం రాంబాబు కూమార్తె ప్రతాన వేడుకకు మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు హాజరై ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ కోయ్యల అచ్యుతురావు కురసం మారప్ప కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## పాత కక్షలు నేపథ్యంలో దాడి

### - యువకుడి పరిస్థితి విషమం

### - ఖమ్మం కి తరలింపు

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-కొత్తగూడెం పట్టణంలోని నెహ్రూ బస్తీలో పాత కక్షల నేపథ్యంలో జరిగిన దాడిలో యువకుడికి తీవ్ర గాయాలైన ఘటన చోటు చేసుకుంది. నెహ్రూ బస్తీలో నివాసముండే ప్రైవేట్ బస్సు డ్రైవర్ నరేష్ అతని స్నేహితుడితో కలిసి పాత కిషన్ హోటల్ వైపు వెళుతుండగా ఆ సమాచారాన్ని తెలుసుకున్న వ్యక్తులు నరేష్ పై దాడికి ఉపక్రమించారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన నరేష్ ను హుటాహుటిన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు ఖమ్మం తీసుకొని వెళ్లారు. బాధితుడి అక్క కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా హోలీ వేడుకలు



కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ముందుగా జిల్లా పోలీస్ అధికారులంతా కలిసి ఎస్పీ క్యాంప్ కార్యాలయానికి వెళ్లి హోలీ వేడుకలకు ఎస్పీ రోహిత్ రాజును ఆహ్వానించారు. అక్కడ అధికారులు, సిబ్బంది రంగులు చల్లుకుంటూ సందడి చేశారు. అనంతరం ఎస్పీతో కలిసి అధికారులంతా హేమచంద్రాపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు చేసుకుని పోలీస్ బ్యాండ్ చప్పుళ్లకు నృత్యాలు చేశారు. జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది ఆనందోత్సవాల మధ్య కేరింతలతో హోలీ వేడుకలను జరుపుకున్నారు.ఈ ఉత్సవాల్లో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డిఎస్పీ వెంకన్న బాబు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.




## టేకులపల్లి లో ఘనంగా లైన్-మ్యాన్ దివస్



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)- లైన్-మ్యాన్ దివస్ సందర్భంగా టేకులపల్లి మండలం టేకులపల్లి సెక్షన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యుత్ శాఖ లైన్-మ్యాన్లను ఘనంగా విద్యుత్ శాఖ అధికారులు బుధవారం సత్కరించినట్లు తెలిపారు.ఏడిఈ రఘురామయ్య , ఏఈ దేవ , సబ్ ఇంజనీర్ ముత్యాల.ప్రసాద్ , ఆధీనంలో లైన్-మ్యాన్ అందరిని, ఘనంగా విద్యుత్ శాఖ తరపున సత్కరించి, వారికి ప్రశంస పత్రాన్ని అందజేశారు. అనంతరం భద్రతా సూత్రాలతో ప్రతిజ్ఞ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ లైన్మెన్ .అబ్దుల్ ముదబిర్, పవన్ కుమార్, రాజేందర్, కోటేశ్వరావు, మోతిరామ్, జగ్గయ్య, రుక్మయ్య,. బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోలీ పండుగ వేడుకలు

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-టేకులపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో హోలీ పండగ సందర్భంగా కులాలకు అతీతంగా పండుగ వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్న ,పెద్ద, కులమత తేడా లేకుండా ఐకమత్యంతో రంగులు వేసుకుంటూ ఆడుకోవడం గ్రామాల ఐక్యతకు చిహ్నామని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.



# నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదుకత లక్ష్యాలను సాధించాలి

**- వికె కోల్ మైన్స్ నుండి మట్టి తొలగింపు పూర్తి చేయాలి**
**-ఏరియా జీఎం జిఎం షాలెం రాజు**
**- అధికారులతో సమీక్ష**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం ఏరియాకి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను, రక్షణకు మొదటి ప్రాధాన్యత నివ్వాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలెం రాజు పేర్కొన్నారు. బుధవారం కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం నందు ఏరియా విభాగాధిపతులు, అధికారులతో బొగ్గు ఉత్పత్తి ఉత్పధాకతలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్తగూడెం ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరం (2025-26)లో నిర్దేశించిన ఉత్పత్తి, ఉత్పాదకతలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం చివరి నెల మార్చిలోకి వచ్చామని, ఈ సంవత్సరం కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణనకు మొదటి ప్రాధాన్యతను ఇస్తూ నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అయితే అందుకు తీసుకోవలసిన చర్యల గురించి సంబంధిత వివిధ విభాగాల అధిపతులు, అధికారులతో చర్చించడం జరిగింది. అలాగే నూతనంగా అనుమతులు తీసుకున్న వికె కోల్ మైన్స్ నుండి మట్టి తొలగింపు పనులు త్వరిత గతిన పూర్తి చేసుకొని బొగ్గు వెలికితీతకు కృషి చేయాలని పేర్కొన్నారు. వీకే కోల్ మైన్స్ సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి నరసింహారావుకు ఇతర సంబందించిన అధికారులకు తెలియజేస్తూ, రుద్రంపూర్ కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నుండి బొగ్గు రవాణాకు ఎటువంటి అంతరాయం కలగకుండా ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేయాలని ఆర్.సి.హెచ్.పి సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం తోపాటు ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, వికెసీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ నరసింహారావు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం ( ఫైనాన్స్) ఈ.బీభత్స, ఏజిఎం (పర్సనల్) జి.వీ మోహన్ రావు, ఏజెంట్ రామ్ భరోస్ మహతో, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు, డిజిఎంలు ఎన్. యోహాన్, జై క్రిస్టఫర్, ఇంచార్జ్ ఆర్.సి.హెచ్.పి అజ్మీర శ్రీనివాస్ వివిధ విభాగాలధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# దుమ్ము,బూడిద బారినుండి కాపాడండి మహాప్రభో...?

**-అశ్వారావుపేటలో కాలేజీ, స్కూల్ పక్కన ఇటుకల బట్టి:**
**-దుమ్ము,బూడిద మరింత పెరిగితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని పిర్యాదు**
**-పిల్లలు, కుటుంబాలు బూడిద దుమ్ముతో ఇబ్బంది**



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట టౌన్‌లోని ఖమ్మం రోడ్డులో ఒక కాలేజీ పక్కనే ఇటుకల తయారు చేసే బట్టి పెట్టడం వల్ల విద్యార్థులు, పరిసరాల్లో నివసించే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. రోజూ ఇటుకల తయారి ప్రక్రియలో ఉత్పత్తి అయ్యే భారీ బూడిద దుమ్ము గాలిలో కలిసిపోయి ఇళ్లలోకి, చుట్టుపక్కల ప్రదేశాలకు చేరుతూ శ్వాసకోశ సమస్యలు, కళ్లలో రొప్పు, దగ్గు, జలుబు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిస్తున్నాయి. పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలు దుమ్ము ఎక్కువగా ఉంటుంది. బయటకు వస్తే దుమ్ము పడుతుంది. బయట పిల్లలు ఆటలు ఆడటం మానేశారు. పిల్లల్ని బయటకు పంపాలంటే ఆ దుమ్ము,బూడిద ఆరోగ్యానికి మంచిది కాదు"అని స్థానిక ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. స్థానిక కుటుంబాలు కూడా, "ఇళ్లలో బూడిద పడుతూ ఉంటుంది. ఇంటి గదులు రోజూ శుభ్రం చేయాల్సి వస్తోంది. దీనికి త్వరగా పరిష్కారం కావాలి" అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బట్టి కాలేజీకి కేవలం 100 మీటర్ల దూరంలో ఉండటం వల్ల పర్యావరణ మాలిన్యం తీవ్రమవుతోంది. ఇటుకల తయారీలో ఉపయోగించే బూడిద,సున్నం వల్ల మరింత రసాయన దుమ్ము విడుదలవుతోంది. గత కొన్ని నెలలుగా ఈ సమస్య పెరిగినా అధికారులు చర్య తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక మున్సిపల్ చైర్మన్‌కు,ఇటీవల ఒక కొందరు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేశామని,తెలిపారు. స్థానికులు పర్యావరణ శాఖ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జోక్యం చేసుకోవాలని కోరారు.



**-పర్యావరణ చట్టాల విరుద్ధం**

కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ (ఎంఓఏఎఫ్, సిసి) జి ఎస్ఆర్ 143(ఈ), 22.02.2022 నోటిఫికేషన్ ప్రకారం, ఇటుకల బట్టులు జనావాస ప్రాంతాలకు కనీసం 500 మీటర్లు, 100-150 మంది జనావాసాలకు 1 కి.మీ. దూరంలో ఉండాలి. స్కూల్స్, హాస్పిటల్స్, పబ్లిక్ భవనాలకు 1 కి.మీ., సున్నిత ప్రాంతాలకు 5 కి.మీ. దూరం కావాలి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అశ్వారావుపేట లో ఇటుక బట్టులు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయి, చాలా బట్టిలకు అనుమతులు లేవు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (టీజీ పిసిబి) సైటింగ్ గైడ్‌లైన్స్ ప్రకారం, ఇటుక బట్టులు జిగ్‌జాగ్ టెక్నాలజీతో మాత్రమే అనుమతి, జనావాసాల మధ్య అక్రమం. బ్రిక్ కిల్న్ (రెగ్యులేషన్) యాక్ట్ 2010 సెక్షన్ 3,6 ప్రకారం, లైసెన్స్ లేకుండా జనావాసాల సమీపంలో ఏర్పాటు నిషేధం, ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగా పట్టణాలు,గ్రామాల్లో ఏర్పాటు చెయ్యాలి. ఏజెన్సీ చట్టాలకు అనుగుణంగానే ఏర్పాటు చెయ్యాలి. అక్రమ ఏర్పాట్లకు అధికారులు చర్యలు తీసుకోవాలి. కానీ అటువైపు చూడకపోవడం విడ్డూరం. ఇప్పటికైనా అధికారులు కనువిప్పు కలిగి చుట్టుపక్క వాసులకు దుమ్ము,బూడిద నుండి విముక్తి కలిగించాలని ప్రజలు కోరుతున్నారు. పబ్లిక్ హెల్త్‌కు హాని జరిగితే తక్షణ చర్యలు అవసరం.

**-మున్సిపల్ కమిషనర్ వివరణ**

మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు ను వివరణ కోరగా, తమకు ఫిర్యాదు అందిందని ఇటుక బట్టి నిర్వహిస్తున్న యాజమాన్యానికి వారి వద్ద ఉన్న అనుమతి పత్రాలు తీసుకురమ్మని చెప్పామని వారు రెండు రోజుల సమయం కోరారని వారి అనుమతులు అన్ని సక్రమంగా ఉంటే విషయాన్ని పరిగణంలోకి తీసుకునీ అక్కడి నుండి వేరొక స్థలానికి మారుస్తామని, చట్ట ప్రకారం చట్టం నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# హరిజన కాలనీ ప్రజల దాహార్తిని తీర్చిన పర్వతనేని ప్రసాద్



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్)**

మందపల్లి గ్రామం లో ఎస్సీ కాలనీవాసు వాసులకు మంచినీళ్లు కొరత నెలకొన్నది. ఆ కాలనీ ప్రజలు కొన్ని సంవత్సరాలుగా మంచినీళ్లు ఇబ్బంది పడుతున్నామని పార్వతి పర్వతనేని ప్రసాద్ కి తెలియజేయగా ఈ మధ్యకాలంలో బోరు వేయగా ఈరోజు కొత్త మోటర్ బిగించి వాటర్ ని వదలడం జరిగింది ఎస్సీ కాలనీవాసులు ప్రసాద్ కి హర్షం తెలియజేశారు ఈ కార్యక్రమంలో మందల పెల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఉజ్జల శ్రీనివాసరావు ఉప సర్పంచ్ చింతలపాటి మురళీకృష్ణ పంచాయతీ సెక్రెటరీ గోపి కరెంటు సిబ్బంది పాల్గొనడం జరిగింది

# అంకంపాలెంలో స్వచ్ఛ భారత్

దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) మండలాపరిధిలోని అంకంపాలెం గ్రామపంచాయతీ సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి , పంచాయతీ సిబ్బందితో కలిసి అంకంపాలెం లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని వారి ఆరోగ్య శ్రేయస్సు కొరకు, గ్రామపంచాయతీ పరిధిలోని ప్రజల పరిశుభ్రత కొరకు పంచాయతీ సిబ్బంది నిరంతరం కృషి చేస్తామని గురుమూర్తి తెలియజేయడం జరిగింది. స్వయంగా అంకంపాలెం సర్పంచ్ పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తూ పంచాయతీ సిబ్బందితో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రతి ఒక్క గ్రామ పౌరులు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ గ్రామ స్వచ్ఛ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

# శ్రీ మద్దిరావమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవంలో ప్రత్యేక పూజలు

అశ్వారావుపేట టౌన్ సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ 1వ వార్డులోని శ్రీశ్రీశ్రీ మద్దిరావమ్మ అమ్మవారి ఆలయంలో వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్,ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, 1వ వార్డు కౌన్సిలర్ దేరంగుల ప్రసాద్, 2వ వార్డు కౌన్సిలర్ దగ్గుమిల్లి మౌనిక నరేంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు భక్తిభావంతో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అమ్మవారి కృపతో అందరూ సుఖశాంతులు పొందాలని ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు పాల్గొని అమ్మవారి కటాక్షం అందరికీ లభించాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. స్థానికులు ఈ ఉత్సవంలో భక్తిభరితంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమం సమాజంలో ఐక్యత, భక్తిని పెంపొందించిందని వారు అన్నారు.



# మున్సిపాలిటీ పాలక వర్గ సభ్యులకు ఘన సన్మానం

## –చౌదరి బాబు (చల్లగుండ్ల వెంకటేశ్వరరావు) ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులకు శాలువాలతో ఘన సన్మానం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 4 :**
మున్సిపాలిటీ పాలకవర్గ సభ్యులకు స్థానిక ఎన్ఎస్పి క్రాస్ రోడ్ ప్రముఖ చౌదరి బాబు భోజనం హోటల్ లో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లగుండ్ల వెంకటేశ్వరరావు (చౌదరి బాబు) ఆధ్వర్యంలో బుధవారం పురపాలకవర్గ సభ్యులకు శాలువాలతో ఘన సన్మానం చేశారు. మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరిలతో పాటు కౌన్సిలర్లు భూక్యా రాంబాయి, దాసరి సుధారాణి, ఉబ్బన రాంబాబు, బీరవల్లి మాధవరావు పెద్ద బోయిన నరసింహారావు, కిష్టం శెట్టి లక్ష్మి, యాస నాగమణి ఖమ్మం పాటి రాధా, గుండ్ల పుల్లారావు, జిల్లెల్ల స్వాతి, లను ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఎన్నికల్లో ఓటమి చెందిన అభ్యర్థులను కూడా సన్మానించారు. అందులో భాగంగా డబుల్ బెడ్ రూమ్ గృహాలలో నివాసం ఉంటున్న ప్రజల సౌకర్యార్థం కోసం మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ఏమైతే వాగ్దానం చేశారో అట్టి వాగ్దానం కోసం వెను వెంటనే స్త్రీలు పురుషులు ఏమైనా జగడాలు చేసుకుని కాలువలో దూకే ప్రయత్నం చేయకుండా, పిల్లలు ఆడుకునేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా ముందస్తుగా ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌదరి బాబు మానవతా దృక్పథంతో ఆయన సొంత వ్యయంతో సుమారుగా 1,70,000 రూపాయలు విలువ చేసే లింక్ మెష్ కాలువ కట్ట ప్రక్కన ఏర్పాటు చేయటం జరిగిందని అట్టి లింక్ మెష్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చౌదరి బాబు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ సమక్షంలో పుర చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగు చేయించడం జరిగింది అంతే కాకుండా చౌదరి బాబు ప్రజల్లో మమేకంగా ఉంటూ వారి సాధక బాధక ల్లో నిత్యం పాలు పంచుకుంటూ వారికి చేధోడు వాదోడుగా ఉండే మొట్ట మొదట వ్యక్తి మన చౌదరి బాబు అని ముమ్మాటికి చెప్పక తప్పదు అనంతరం చౌదరి బాబు మీడియాతో మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ లో నివాసం ఉండే వారికి ఇంటికి వంద రూపాయలు వేసుకొని ఒక వ్యక్తిని నియమించారని అందుకు గాను అట్టి నియమించిన వ్యక్తికి వీరు 100 రూపాయలు ఇవ్వకుండా పురపాలక సంఘం నుండి అట్టి రుసుము నెలకు 7000 రూపాయలను అతనికి అందజేయాలని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కు విన్నవించారు అంతే కాకుండా శుభకార్యాలు విషయంలో వారు ఇబ్బంది పడకుండా రేకుల సహాయంతో వారికి ఒక మండపాన్ని కూడా ఏర్పాటు చేయాలని అన్నారు డబుల్ బెడ్ రూమ్ పైన స్లాబులు వర్షాలు వస్తే కురుస్తున్నాయని మట్టా కు చౌదరి బాబు క్షుణ్ణంగా వివరించారు దానికి మట్టా సానుకూలంగా స్పందించి తప్పకుండా ఒకదాని వెంట మరొకటి చేద్దామని మట్టా డబుల్ బెడ్రూమ్ లో నివసించే ప్రజలకు భరోసా కల్పించారు, దీనితో డబుల్ బెడ్రూమ్ లోని ప్రజలు హర్షాతిరేకాలు తెలియ చేస్తూ ముఖ్యులందరిని దుశ్శాలువాలతో సత్కరించారు. తదనంతరం మంగళవారం మసీదులో మృతి చెందిన గౌస్ నివాసగృహానికి వెళ్లి గౌస్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓ దార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ప్రగాఢ సానుభూతిని కూడా తెలియజేశారుకల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె ఉస్మాన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, భాగం ప్రభాకర్ చౌదరి మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బంకా బాబు మాగంటి బోసు మాజీ ఎంపీటీసీ సభ్యులు దామల రాజు మాజీ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు వేము దినాకర్ ఉబ్బన ప్రభాకర్ రావు తోట జనార్ధన్ యాసా శ్రీకాంత్ పుర మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు కాటేపల్లి కిరణ్ నోటి కృష్ణారెడ్డి షేక్ సైదా ఓర్సు కృష్ణ ఎక్కిరాల పోతయ్య దామాల దయాకర్ అంగోతు శ్రీనివాసరావు షేక్ బడేమియా రిటైర్డ్ ఉద్యోగి ప్రేమేశ్వరరావు మాజీ వార్డు సభ్యులు అఫ్రోజ్ బాలకోటేశ్వరరావు పొంగులేటి చిన్న బుజ్జి అంజిరెడ్డి మేకల రవి బాలాజీ నాయక్ కంభంపాటి వీరస్వామి రవి నాయక్ వాసు నాయక్ బొల్లం ఉపేంద్ర బొడ్డు తిరుపతిరావు భానోత్ వాసు ధరావత్ రవికుమార్ పురపాలక సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ఘనంగా రాయల సుభాస్ చంద్రబోస్ వర్ధంతి

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ నాయకులు రాయల సుభాస్ చంద్రబోస్ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మండలం ఎల్లన్నగర్ గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ గ్రామ కమిటీ కార్యదర్శి గండికోట రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాయల సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.పదో వర్ధంతి సభ ఈ సందర్భంగా ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జోహార్లు జోహార్లు అంటూ ఆయనను గుర్తు చేసుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వైరా డివిజన్ నాయకులు పాశం అప్పారావు మాట్లాడుతూ తెలంగాణ మట్టి మాగానాల్లో నుంచి ఖమ్మం జిల్లా పోరాట కౌగిళ్లలో నుంచి విప్లవశక్తిగా శ్రమిశీచిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ పోరాటాలతో ప్రజలకే తన జీవితం అంకితం చేశారన్నారు.50 సంవత్సరాల అజ్ఞాత జీవితం గడిపి విద్యార్థి ఉద్యమ పోరాట మైదానాలు నుంచే అడవి పొత్తిళ్లలో వెళ్లి సాయదళపతిగా నిర్మాణ కర్తగా సుమారు 26 సంవత్సరాలు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారనీ సమాజంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులు గురించి ఎప్పటికప్పుడు అధ్యయనం చేసి పరిస్థితులకు అనుగుణంగా మన ఎత్తుగడలను విధానాలను తగిన విధంగా ఎలా అభివృద్ధి చేసుకోవాలో మార్చుకోవాలో తీవ్రంగా ఆలోచించేవారనీ గుర్తు చేసారు.భూమి భుక్తి విముక్తి కోసం తను నమ్మిన సిద్ధాంతం కోసం చివర వరకు పోరాడిన పోరాట యోధుడు కామ్రేడ్



రాయల సుభస్ చంద్రబోస్ ఆయన ఆశ సాధన కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేయాలని యువకులు పోరాటాలలో పాల్గొనాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.ఈ నెల 10న హైదరాబాద్ సుందర విజ్ఞాన కేంద్రంలో ఉదయం10 గంటలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్... కామ్రేడ్ రవన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే రవన్న పదో వర్ధంతి సభను. విప్లవ అభిమానులు ప్రజాస్వామిక వాదులు ఈ సభలో పాల్గొని నివాళులు అర్పించి కోరారు. కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు గోగుల సోములు గండికోట బాబు రాపోలు కృష్ణ గండికోట లక్ష్మణ్ గోగుల వెంకన్న గుగులోతు లాల్ సింగ్ ధరావతురాఫ్ సునీత మారోని లాలి మత్తు ఎత్తర రమేష్ కొంచెం రమేష్ ఆలకుంట శ్రీను ఆలకుంట వెంకన్న పెద్ద రాములు శ్రీరామ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నద్యాల లక్ష్మి మృతి

## --పురుగుమందు తాగి మృతి చెందినట్లు ఆనవాళ్లు...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
పురుగుమందు తాగిన ఆనవాళ్ళతో నద్యాల లక్ష్మి(50)అనే మహిళ మృతి చెందినట్లు స్థానికులు గుర్తించిన సంఘటన గంగేడ్లపాడు సమీపంలో గురువారం చోటు చేసుకుంది .మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామానికి చెందిన నద్యాల లక్ష్మి బుదవారం ఉదయం ఇంట్లో నుంచి వెళ్లిపోయిందని కుటుంబ సభ్యులు గాలిస్తున్న దొరకక పోవటంతో లక్ష్మి భర్త వెంకటేశ్వర్లు పోలీస్ లకు పిర్యాదు చేసారు.గురువారం మధ్యాహ్నం గంగెడ్లపాడు సమీపంలో స్థానికులు గుర్తించి 100 డైల్ సమాచారంతో ఎస్ ఐ సూరజ్ ,హెడ్ కానిస్టేబుల్ జడల రవి సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించగా పక్కనే వున్న కంప చెట్లలో పురుగుమందు డబ్బాను గుర్తించారు .మృతురాలికి ఇద్దరు కుమారులలో పెద్దకుమారుడు గత 8 నెలల క్రితం మృతి చేదడంతో మానసిక బాగోలేక పురుగుమందు త్రాగి చనిపోయినట్లుగా గుర్తించారు.కేసు నమోదు చేసి పోస్టుమార్టం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.



# ఇద్దరి ప్రాణాలు కాపాడిన సహస వీరుడు రమేష్ కి అభినందనలు..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
ఎన్ఎస్పీ బోనకల్ బ్రాంచి కెనాల్ లో కొట్టుకు పోతున్న వారిని ఇండోఖత్తర్ సిబ్బంది ఉప్పతల రమేష్ కాపాడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది...వివరాలు ఇలా వున్నాయి.ఖమ్మం నగరానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మండల పరిధిలోని తనికెళ్ళ సమీపంలో గల బోనాకల్ బ్రాంచ్ మేజర్ కెనాల్(కాలువ)లో దిగి స్థానం చేస్తుండగా కాళ్ళు జారీ కాలువలో కొట్టుకుపోతున్న విషయాన్ని గమనించిన స్థానికులు కేకలు వేస్తుండగా తుమ్మలపల్లి రోడ్ వైపు అటుగా వెళ్తున్న గ్రీన్ ల్యాండ్ సిబ్బంది రమేష్,జాని గమంచి వెంటనే రమేష్ కాలువలోకి దూకి కొట్టుకుపోతున్న వారిని ప్రమాదం నుండి రక్షించిండు."సాహసం చేయరా డింభకా"నినాదం రమేష్ కి ఎంతో నచ్చే పదం.గ్రీన్ ల్యాండ్ లో ప్రవేట్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తు ఏం డి పోలిశెట్టి గిరి వద్ద నమ్మకస్తుడిగా ఉశీటు పదిమందికి సహాయపడలన్న గిరి ఆలోచనతో కాలువలో కొట్టుకుపోతున్న వారిని ప్రాణత్యాగం చేసి కాపాడినట్లు రమేష్ వివరించారు.ఈ సందర్భంగా రమేష్ ను ఏండి గిరితో పాటు,పలువురు అభినందించారు.



# త్రివేణిలో ఘనంగా ఫన్ ఫెస్ట్









**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఖమ్మం పట్టణంలోని స్థానిక విద్యాసంస్థ త్రివేణి టాలెంట్ స్కూల్లో 6వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులకు ఫన్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ శ్రీ కూరపాటి ప్రదీప్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ గమ్యం చేరే వరకూ సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని,ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని పెట్టుకుని అది నెరవేరే వరకూ విశ్రమించకుండా ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. సభాధ్యక్షత వహించిన కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ పిల్లలందరూ వ్యక్తిగత క్రమశిక్షణ కలిగిఉండాలని అప్పుడే వారు కోరుకున్న గమ్యాన్ని చేరుకుంటారని,... .పిల్లలకి ఈ ఫన్ ఫెస్ట్ లాంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ వాళ్ల లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడం లో త్రివేణి ఎప్పుడూ ముందు ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు అకాడమిక్ ఎక్సలెం ట్ అవార్డులు, అత్యుత్తమ హాజరు కలిగిన విద్యార్థులకు మమెంటోస్ ఇచ్చి అభినంది ంచారు.

తదనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య గీతాలు ఆహుతులను అలరించాయి.పిల్లల ప్రదర్శనలను తిలకించి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, సి ఓ అడ్మిన్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ మరియు ట్రాన్స్పోర్ట్ ఇంచార్జి సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.







# వెలుగుమట్ల భూదాన భూమి బాధితులకు ఇండ్లు లేని పేదలకు అక్కడే పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం : బీసీ ఎస్సి ఎస్టి జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బీసీ ఎస్సి ఎస్టి జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వెలుగుమట్ల భూదాన భూమి బాధితుల సమస్యలపై పలు డిమాండ్ల మీద వినతి పత్రాన్ని అందజేశారు . వెలుగుమట్లలోని 147 , 148 , 149 సర్వే నెంబర్లలోని భూదాన్ ట్రస్ట్ 62 ఎకరాలలో ఉన్న ఇండ్లు కూల్చబడి నిరాశ్రయులైన ప్రజలకు మరియు ఇండ్లు లేని ఇతర పేదలకు అక్కడే పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలి , భూదాన్ ట్రస్ట్ వారి 62 ఎకరాల భూమి ఉండగా కేవలం 31 ఎకరాలను మాత్రమే నిర్ధారించటం పై వివరణ ఇవ్వాలి బాధితులకు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా ఇండ్లను కూల్చడం అప్రజాస్వామికము దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలి ఈ సమస్య పరిష్కారం అయ్యేవరకు బాధితులందరికీ సరైన పునరావాస



కేంద్రలలో పౌష్టికరమైన భోజన ఏర్పాట్లు , వైద్య సౌకర్యం , విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించగలరు , బయో టాయిలెట్స్ ఏర్పాట్లు మరియు పరిసరాల పరిశుభ్రతపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పోడకంటి రాంబాబు , జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరావు , కో కన్వీనర్ కొర్లపాటి రాఘవులు , కటకం వెంకటలక్ష్మి , జిల్లా కమిటీ మెంబర్ అనిక నాగేశ్వరరావు యాదవ్ , నర్ల శేషయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు .

# అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

ఉమ్మడి గౌరారం మాజీ సర్పంచ్ కుంజా చింపమ్మ (70) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. పెనుబల్లి మండలంలోని గౌరారం (పార్థసారథి పురం ) ఉమ్మడి గౌరారం సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై 2006 నుండి 2011 సంవత్సరం వరకు కుంజ చెంపమ్మ విధులు నిర్వర్తించారు. మృతురాలి కోడలు కుంజ సామ్రాజ్యం 2018 - 23 సంవత్సరాలు సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై విధులు నిర్వహించారు. మాజీ జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, మాజీ ఏఎంసి చైర్మన్ లక్ష్మణరావు, ఇతర ప్రముఖులు మాజీ సర్పంచ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.



# పేదలకు అండగా పువ్వాడ పౌండేషన్..

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**





వెలుగుమట్ల బుదాన్ భూముల్లో ఇళ్ళు కోల్పోయిన వారికి ప్రతి రోజు భోజనం మరియు మంచినీటి సౌకర్యాలు కల్పిస్తూ పువ్వాడ పౌండేషన్ అండగా ఉంటుంది.ఈరోజు మమత సంస్థల డైరెక్టర్ పువ్వాడ నరేన్ రాజ్ పేదవారికి భోజనం వడ్డించారు.వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు భోజన ఏర్పాట్లలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ మార్కెట్ చైర్మన్ =జీజ కృష్ణ,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి, మహిళ నాయకురాలు కొల్లు పద్మ, నాయకులు బోజెండ్ల రామ్మోహన్,ఖయ్యూమ్,రచార కార్యదర్శి షకీనా,ఆరెంపుల వీరభద్రం,వీరేందర్ గౌడ్,వెంకట్,ఉస్మాన్, సతీష్,తిరుమల్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సి.సి రోడ్లకు శంకుస్థాపన చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్- బండారు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మండల పరిధిలోని రామన్నపాలెం, పేగళ్ళపాడు, గ్రామాల్లో సి.సి రోడ్లకు బుధవారం మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు గ్రామ సర్పంచి పరమేశ్వరి, కాకర్లమూడి అనిల్ కుమార్ తో కలిసి శంకుస్థాపన చేశారు. పెగళ్ళపాడు రూ. 3.5 లక్షలు..రామన్నపాలెం రూ. 2 లక్షలు.. రూ.5.5 లక్షలు ఉపాధి హామీ పథకం నుండి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన అంతర్గత రోడ్లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, సర్పంచులు వేమిరెడ్డి పరమేశ్వరి, కాకర్లమూడి అనిల్ కుమార్,షేక్ జానీ భాష, ఎస్.వెంకటనారాయణ, ఐలూరు నాగిరెడ్డి, నందిగామ సందీప్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బందికి ఘన సన్మానం.. డీ ఈ బాబురావు

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వివిధ హోదాలో ఉన్న ఉద్యోగస్తులను గురువారం ఘనంగా సన్మానించారు. లైన్మెన్"దివాస్"సందర్భంగా కొనిజర్ల,పెద్దగోపతి సెక్షన్ లో పనిచేస్తున్న క్షేత్ర సాయి సిబ్బంది ఫోర్మన్, సీనియర్ లైన్ ఇన్ స్పెక్టర్, లైన్మెన్, అసిస్టెంట్ లైన్మెన్, ఆన్ మ్యాండ్ సిబ్బంది తో పాటు సబ్ స్టేషన్ ఆపరేటర్లను శాలువుల కప్పి ఘనంగా సన్మానించారు.ప్రశాంస పత్రాలను ఖమ్మం డిఇ టెక్నికల్ చిన్న బాబురావు చేతుల మీదగా అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసినవారికి సంస్థలో గుర్తింపు తో పాటు ప్రమోషన్ అందుకోవచ్చునన్నారు.ప్రతి నిత్యం ప్రజలకు,రైతులకు అందుబాటులో ఉండేది క్షేత్రస్థాయి ఉద్యోగులని మీరు చేసే పని మీ ఎదుగుదలకు దోదపడుతుందని ఆయన అన్నారు.అభినంధన కార్యక్రమంలో ఏఈ రాయల సురేష్,సబ్ ఇంజనీరింగ్ దుర్గ భవాని పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

-మున్సిపల్ చైర్ పర్సన్ రేహన బేగం, కమల్ పాషా సాకారంతో



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి పట్టణం పరిధిలోని యువసేవ సమితి ఆధ్వర్యంలో 1500.మంది ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్,సత్తుపల్లి మున్సిపల్ చైర్పర్సన్ రేహన బేగం కమల్ పాషా చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. యువసేవ సమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ మాట్లాడుతూ, యువసేవ సమితి చేస్తున్న అనేక కార్యక్రమాలకు అనేకమంది ముందుకు వచ్చి సమాజ సేవలో భాగస్వాములు కావాలని భవిష్యత్తు యువత సేవా సమితి అనేక కార్యక్రమాలు చేపట్టాలని మరింత మంది కి సేవలందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రేహనా కమలపాషా, సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు బొంతు వేణు, పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# గ్రంథాలయ ఏర్పాటుకు 40,000 ఆర్థిక సహాయం అందించి దాతృత్వం చాటిన గ్రామ నివాసులు

**ఖమ్మం, సూర్య రూరల్ న్యూస్ మార్చి 04**
ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో మాజీ రూరల్ మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండి జగదీష్,సర్పంచ్ బండి సతీష్ ,ఉప సర్పంచ్ షేక్ దావూద్ ఆధ్వర్యంలో ఆరెంపుల గ్రామ నివాసులైన మీసాల నాగేశ్వర్ రావు (రాష్ట్ర చిత్ర కారుల సంఘం గౌరవ అధ్యక్షుడు), మేడ సతీష్ (పోలీస్ డిపార్ట్మెంట్) కలిసి గ్రామంలో యువత మంచి మార్గంలో నడుచుకొని,చెడు వ్యసనాలకు లోను కాకుండా కాంపిటేటివ్ పరీక్షలు అలాగే మెయిన్స్,నీట్, గ్రూప్స్ నందు మెరిట్ సాధించేందుకు అవసరమయ్యే అన్ని పుస్తక సముదాయాల్ని గ్రంథాలయంలో ఉంచి వారికి తోడ్పాటు అందిస్తామని అందుకుగాను వారు ఇద్దరి భాగస్వామ్యంలో చెరో 20,000/- ల చొప్పున మొత్తం 40,000/- సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ లకు చెక్ లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి చేసే సేవ మరువరానిది అని కొనియాడి ముందు గ్రంథాలయనికి ఎటువంటి సహకారాన్నైన అందిస్తామని,గ్రామ అభివృద్ధిలో ముందు వరసలో ఉంటామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఏర్పాటు చేయబోయే గ్రంథాలయ అభివృద్ధి కొరకు గ్రామంలో రాజకీయ వ్యాపార ఉద్యోగ అన్ని రకాల ప్రజలు తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు.






విద్యార్థినీ విద్యార్థులు మరియు పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేవారు ఈ గ్రంథాలయాన్ని సక్రమంగా వినియోగించుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిరణ్,గ్రామ పెద్దలు పప్పుల రమణ,పెరుమాళ్లపల్లి రమేష్ బాబు,ప్రాథమిక పాఠశాల,ప్రైమరీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆమంచి సత్యనారాయణ, నాగుల్ మీరా మరియు సీనియర్ జర్నలిస్ట్ పప్పుల వేణుగోపాల్,శంకర్, ఫణి కుమార్, ముత్తయ్య, రవీందర్, ధర్మేంద్ర, కన్ని తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ తులసీరామ్ కుటుంబానికి భీమా సొమ్ము అందజేత..

## -రూ. రెండు లక్షల చెక్ అందజేసిన పోస్టల్ అధికారులు..

**సింగరేణి సూర్యా మేజర్ న్యూస్**
సింగరేణిటకారేపల్లి మార్చి3ఈసింగరేణి మండల పరిధిలోని బోటితండా గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య తులసీరామ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.గతంలో పోస్ట్ ఆఫీస్ ద్వారా తన పేరు మీద పీఎంజేజేబివై ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం జరిగింది.ఈ పాలసీ ద్వారా వచ్చిన భీమా మొత్తం రూ. 2 లక్షల కు సంబంధించిన చెక్కును బోటి తండా సర్పంచ్ బాదావత్ మంగీలాల్,జిల్లా పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి చేతుల మీదుగా బుధవారం తులసీరామ్ సతీమణి విజయలక్ష్మికు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐపీఓ, ఎంఓలు, ఐపిపిబి మేనేజర్లు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ సాయి, పోస్టల్ సిబ్బంది బి రామకృష్ణ, జి శరణ్, జె విజయ్ , యశ్వంత్, జవహర్, నవీన్, ప్రత్యూష , రమ్య గ్రామస్తులు పాల్గొన్నారు



# ఆక్సిడెంట్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
బుధవారం నాడు ఆక్సిడెంట్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్నది. సత్తుపల్లి పోలీసు వారు తెలిపిన ప్రకారం బుధవారం ఉదయం 5.00 గంటల సమయం లో సతుపల్లి మండలం తాళ్ళమడ గ్రామ శివారు లో ఆక్సిడెంట్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినాడు.వయస్సు సుమారు 60 సం.లు, మృతుడు నీలం రంగు టీ-షర్ట్, నీలం నిక్కరు ధరించి వున్నాడు, నలుపు రంగు, మృత దేహం ప్రస్తుతం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చ్రి నందు కలదు అని వివరాలు తెలిసిన వారు పోలీస్ స్టేషన్ నందు సమాచారం ఇవ్వగలరు అని తెలిపినారు. సత్తుపల్లి పి ఎస్ , 87126 59168.

# కోనేటి లక్ష్మయ్యకు ఘన నివాళులర్పించిన...

## -ఖమ్మం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు...



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
ఖమ్మం జిల్లా ఖమ్మం పట్టణ పరిధిలోని బోనకల్ రోడ్డు శ్రీరామ్ హిల్స్ నందు కోనేటి లక్ష్మయ్య దశదినకర్మలో పాల్గొని ఘన నివాళులర్పించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి లక్ష్మయ్య కుమారుడు కోనేటి నారాయణను పరామర్శించి మనోధైర్యంతో ముందుండాలని ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, శెట్టి రంగారావు, ఆకుతోట రాజశేఖర్, అనంతుల నరసింహారావు పాల్గొన్నారు.

# లైన్ మెన్ దివస్ సందర్భంగా క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రశంసాపత్రాలు



**వైరా రూరల్(సూర్య న్యూస్):–**
ప్రాణాలకు తెగించి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా,పునరుద్ధరణ, మెయింటెనెన్స్ పనులలో కీలకంగా వ్యవహరిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి లైన్ మెన్ దివస్ సందర్భంగా బుధవారం వైరా సబ్ డివిజన్ పరిధిలో టౌన్,రూరల్ సెక్షన్లలో పనిచేస్తున్న ఫోర్ మెన్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్,లైన్మెన్,అసిస్టెంట్ లైన్మెన్, అన్మాన్డ్ సిబ్బంది, స్పాట్ బిల్లర్స్, సబ్ ఆపరేటర్లను సంబంధిత అధికారులు ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లైన్మెన్ల ప్రాముఖ్యత విద్యుత్ శాఖలో వారు అందిస్తున్న సేవలు పని సమయంలో తీసుకోవలసిన భద్రత, జాగ్రత్తలు గురించి వక్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో డిఈ వై. రమేష్ కుమార్,ఏడిఈ పీ. కిరణ్ కుమార్, వైరా టౌన్ రూరల్ సెక్షన్ ఏఈ వెంకట సాయి కుమార్, సబ్ ఇంజనీర్స్,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దుర్మార్గమైన దాడిని ఖండించండి.. టియుసిఐ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణిటకారేపల్లి మార్చి 3 ఊ మాదారం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ... ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్,దుర్మార్గా దాడిని ఖండించండి...... టియుసిఐ డిమాండ్. పశ్చిమాషియాపై ఆదిపత్యం,ఆయిల్ కోసమే యుద్ధం తప్ప మరొకటి కాదని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి జి రామయ్య అన్నారు.బుధవారం మాదారంలో స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ లో మాట్లాడుతూ ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తూ పేద దేశాలపై అమెరికా దాడులను కార్మిక వర్గం ఎదిరించాలని వారన్నారు.ఇరాన్ అధ్యక్షుని హత్య చేయడం దుర్మార్గమని వారన్నారు ఆయిల్ బాంబులతో చిన్నపిల్లలపై దాడులు చేయడం వెంటనే ఆపు చేయాలని,అనేకమంది కార్మికులు అభద్రతతో కువైట్ లో జీవిస్తున్నారని వారన్నారు.ఈ యుద్ధం వల్ల నిత్యవసర వస్తువులు రేట్లు పెరిగి పోతాయని వారన్నారు . జనవరిలో వెనిజులా అధ్యక్షున్ని ఎతకెళ్లి ఆ దేశాన్ని అదుపులోకి తెచ్చుకున్నారని వారు విమర్శించార,గాజా దేశాన్ని మర భూమిగా మార్చిన ఘనత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కే దక్కుతుంది ఆరోపించారు.ప్రపంచ వనరులపై ఆదిపత్యం కోసమే ఈ యుద్ధం. ప్రపంచ వాణిజ్య రాజకీయ,ఆర్థిక, ఆధిపత్యం కోసమే అమెరికా పెంపుడు జంతువైన ఇజ్రాయిల్ ఈ మారణ హోమానికి పాల్పడుతుందని వారు ఆరోపించారు,కావున ఇప్పటికైనా ట్రంప్ ఈ యుద్ధాన్ని ఆపి శాంతి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలి వారి డిమాండ్ చేశారు. కువైట్ ప్రాంతాల్లో తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతాల సంబంధించిన తెలుగు ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని వారిని స్వదేశానికి తీసుకురావటం కోసంమోడీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారికి భద్రత కల్పించాలని వారు కోరారు.అదేవిధంగా ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తున్న అమెరికా




అధ్యక్షుడు ట్రంప్ విధానాలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని అంతర్జాతీయ సంస్థలు జోక్యం చేసుకోవాలని నరహంతకులతో మోడీ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలు అన్నిటిని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. భారత్ లాంటి అలీన దేశం ప్రపంచ హంతకులతో చేతులు కలుపుకోవటం నీతి బాహ్యమైన చర్యని వారు అన్నారు.ఇరాన్ ప్రజలకు సంఘీభావం తెలపాలని వారు కోరారు.ఈ జనరల్ బాడీలో టి యు సి ఐ జిల్లా నాయకులు ధర ఉత్సాకులు కైరుద్దీన్ ,వీరు, ఇబ్రహీం, సుమన్, లక్ష్మణ్, సంతు, తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేసిన సోషల్ వర్కర్ లతీఫ్

**-ముఖ్య అతిథులుగా కేజీ సిరిపురం గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్**
**-శెట్టిపల్లి శ్రీనివాసరావు,జంగా పుష్పావతి**

**వైరా రూరల్(సూర్య న్యూస్):-**

మండల పరిధిలోని సిరిపురం కేజీ సిరిపురం,తల్లాడ మండలం పాత పినపాక గ్రామాల్లో గల ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సోషల్ వర్కర్ లతీఫ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ జంగా పుష్పావతి ల చేతుల మీదుగా ప్యాడ్స్,పెన్నులు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సమాజ సేవకుడు లతీఫ్ మాట్లాడుతూ మార్చి 14 నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభోత్సనందున ప్రతి విద్యార్థి భయపడకుండా పట్టుదలతో పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించి



పాఠశాలలకి మన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమాల్లో షేక్ కతీజాబి,నూర్జహాన్,అమ్మ కమిటీ చైర్మన్ ఇనపనూరి కృష్ణవేణి,గ్రామ పెద్దలు ప్రధానోపాధ్యాయురాలు , సూర్య కుమారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని లారీ డ్రైవర్ మృతి

**- పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



ఉరి వేసుకుని లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన సత్తుపల్లి పట్టణం వెంగళరావు నగర్ లో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని వెంగళరావు నగర్ కాలనీ రోడ్ నెంబర్ 7 కు చెందిన కొల్లి పర మల్లికార్జున్ (25) గత కొంతకాలంగా లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తుండగా బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని మృతి చెందాడు. బంధువులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు, మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# పెవిలియన్ గ్రౌండ్లో ఘనంగా ఖమ్మం రంగోత్సవ్ హోలీ మేళ!





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

బుధవారం: ఖమ్మం నగరంలోని స్థానిక పెవిలియన్ గ్రౌండ్లో ౦== ఆర్తో ఆక్సిడెంట్ కేర్ మరియు పలు సంస్థల సౌజన్యంతో ఖమ్మం రంగోత్సవ్ హోలీ మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాది మంది యువతి యువకులు ఉత్సాహంగా పాల్గొని ప్రత్యేక ఆకర్షగా నిలిచిన జబర్దస్త్ టీం తో ఉత్సవ సంబరాలను ఆటపాటలతో తీరొక్క రంగులతో రంగుల మయమై ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఉర్రూతలూగించారు.ఈ రంగోత్సవ్ హోలీ మేళాలో ముఖ్యఅతిథిగా దీ=ా జిల్లా నాయకులు తోట రామారావు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి వారు సైతం యువతకేరింతల నడుమ తాను సైతం నృత్యాలు చేస్తూ హోలీ సంబరాల్లో పాల్గొన్నారు. వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ హోలీ రంగులు, ప్రేమ మరియు ఆనందాల పండుగని. ఇది చెడు పై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుందని ఈ పండుగలో ప్రజలు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటు కుల మతాలకతీతంగా భేదాభిప్రాయాలను మరిచి స్నేహంతో సంబరాలు చేసుకుంటారని కొనియాడుతూ ఈ హోలీ పండగ మన జీవితాల్లో కూడా సంతోషాలను



రంగులను నింపాలని ఆశిస్తూ! రసాయనాలు లేని ప్రకృతి సిద్ధమైన రంగులతో సురక్షితంగా ఆనందంగా హోలీ జరుపుకుందామని పిలుపునిచ్చి ఇంత మంచి ఈవెంట్ మన ఖమ్మంలో నిర్వహించటం చాలా గొప్ప శుభ పరిణామం అని నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జబర్దస్త్ ఫ్రేమ్ తమ డాన్సులతో పాటలతో అలరించారు ఈ వీట్లో యువతీ యువకులకు ఖమ్మం నగర ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తోట లక్ష్మణ్, తోట రమేష్ , కోటయ్య, కిషన్ నాయక్ , మహేష్ రవీందర్, వీరేందర్, మోటే కుమార్, మరియు అనేక ప్రతినిధులు పాల్గొన్నారు.

# భక్తులు అమ్మ వారికి బోనాలు సమర్పించి మొక్కులు

**-అంకమ్మ తల్లి జాతరలో ప్రభల సందడి**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధి లోని చెరువుమాధారం శ్రీ అంకమ్మ తల్లి జాతర ను రెండో రోజు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాలయంలో అమ్మ వారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో గ్రామ ప్రభల కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు.ప్రభలను గ్రామస్తులు పోటీ పడి ప్రభలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. ప్రభల ను తిలకించేందుకు పరిసర ప్రాంతంలో పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.జాతర తో గ్రామంలో సందడి నెలకొంది.అంకమ్మ దేవాలయం కమిటి ప్రతినిధుల ఆధ్వర్యంలో జాతర వేడుకలు కనుల పండుగా జరుపుతున్నారు.పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరగాని యల్లయ్య తో పాటు పాలకవర్గం సభ్యులు,దేవాలయం కమిటీ నిర్వహాకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబురాన్నింటిన హోలీ సంబురాలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని వివిధ గ్రామాలలో బుధవారం హోలీ సంబురాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పంచాయతీ వార్డు సభ్యులు రాయపూడి రోహిత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.రాజస్థాన్ కు చెందిన యువత ఆటా, పాటలతో సందడి చేశారు. రంగులు చల్లుకుంటూ కేరింతలో ఉత్సహం నడుమ వేడుకలు నిర్వహించారు. మంగాపురం,పైనంపల్లి, ఆజయతండా, రాజేశ్వరపురం, బోదులబండ,నాచేపల్లి తదితర గ్రామాలలో యువత, మహిళలు,చిన్నారులు హోలీ వేడుకలు ఉత్సాభరితంగా నిర్వహించారు.యువత బైక్ విన్యాసాలు చేశారు. రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. మండల ప్రజలకు మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,శాఖమూరి రమేష్,కోడాలి గోవిందరావు,బచ్చలకూరి నాగరాజు లు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.